UTF

ఐక్యఉపాధ్యాయ



పబ్లిక్ పరీక్షా పత్రాలు వెలికి వచ్చేతీరు
పగటి దోపిడీకి మరోమారు పేరు

1985
మార్చి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
—అధికార పత్రిక

సంపుటి 11
సంచిక 3

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY.

ఉపాధ్యాయులకు మనవి!

విజ్ఞాన్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

1985-86 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్‌లో మారిన నూతన సిలబస్‌కు అనుగుణంగా M.P., BiP., కోర్సులతో ప్రారంభించబడుతున్నది.

ఉత్తమ ప్రమాణాలు సాధించడానికి అనేకమంది ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి మా అభినందనలు. ఈ కృషికి సంఘటిత రూపం ఇవ్వటానికి 10వ తరగతిలో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు వారి అభిరుచులకు అనుగుణంగా డాక్టర్లుగా, ఇంజనీర్లుగా రూపురేఖలు దిద్దే ఉద్దేశ్యముతో ఈ విజ్ఞాన్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి నిర్వహించబడుతుంది.

* ఆధునిక పద్ధతిలో శాస్త్రీయ విద్యాబోధన
* పూర్తి రెసిడెన్షియల్ ఏర్పాట్లు
* అనుభవజ్ఞులు, నిపుణులైన లెక్చరర్లు
* మీ అబ్బాయిని/అమ్మాయిని, డాక్టరుగా/ఇంజనీరుగా తీర్చిదిద్దే బాధ్యత మాకు వదలివేయండి
** మీ పిల్లల 2 సంవత్సరాల ఇంటర్మీడియట్ చదువు బాధ్యత మేము స్వీకరిస్తున్నాము.
** INTERMEDIATE లో FIRST CLASS గ్యారంటీని మేము ఇస్తున్నాము.
** ఈ రెండు సంవత్సరాలు మెడికల్/ఇంజనీరింగ్ ఎంట్రన్స్ శిక్షణ.

NTSE, NDA, IIT మొదలైన COMPETITIVE EXAMINATIONS కూడా శిక్షణ ఇవ్వబడుతుంది.

VIGNAN RESIDENTIAL JUNIOR COLLEGE
RAMA MANDIRAM St., GOVERNORPET,
VIJAYAWADA-520002

మా సంస్థలో మీ పిల్లలను చేర్చి, చేర్పించి వారి భవిష్యత్తుకు విజయసాధనకు కారకులు కండి.

DIRECTOR
P. RAGHAVA SWAMY
M.Sc., M.A.,

PRINCIPAL
C.V.K. RAO
M.Sc., C.C.E (UK)

PRAGATHI devar..

జీవిత చందాదారులు


4341 యం. ఆర్. రెడ్డి
జహీరాబాద్, మెదక్


4342 ఆర్. మైసారెడ్డి
జహీరాబాద్, మెదక్

4343 సి. హెచ్. భిక్షమయ్య
వలాల, నల్గొండ

4345 చిరంజీవికి శుభాకాంక్షలతో
ఆర్. రామచంద్రరాజు, జగన్నాథపురం, చిత్తూరు


4346 డి. వెంకటేశ్వర్లు
దమ్మపేట, ఖమ్మం


4357 సయ్యద్ మహబూబ్
ఆత్మకూరు, కర్నూలు


4359 గోవిందయ్య
నిజామాబాద్


4361 బి. చెంగల్‌రాయనాయుడు
గంగమాంబాపురం, చిత్తూరు


శ్రీ యస్. భూషణ గురుక్కల్
చిత్తూరు, భవననిధి రు. 116/-

రాష్ట్రప్రభుత్వ అవార్డు గ్రహీత
ప్రభుత్వ జూనియర్ కళాశాల, కోవూరు, ప్రిన్సిపా
శ్రీ బి. వెంకట సుబ్బయ్య

IKYA UPADHYAYA

Life Subscription 150-00
Yearly ,, 15-00
Single copy 1-25

Ikya Upadhyaya
Palapartivari Street
Vijayawada
520 002

Grams : "UTIYEF" Phone : 63606

ఐక్య ఉపాధ్యాయ

సంపాదకవర్గం:

మైనేని వెంకటరత్నం
(ప్రధాన సంపాదకుడు)
అప్పారి వెంకటస్వామి
ఎన్. సీతారామాచారి
కె. కేశవరెడ్డి

సంపుటి 11 1985 మార్చి సంచిక - 3

ప్రహసనాలుగా మారిన పరీక్షలు!

'పరీక్షలు పవిత్రంగా జరగాలి. కట్టుదిట్టంగా జరగాలి ఇప్పుడున్నట్టు జ్ఞాపకానికి గాక జ్ఞానానికి పరీక్షగా ఉండాలి. పరీక్షా విధానంలోని అవకతవకలు తొలగించి మౌలిక సంస్కరణలు అమలుపరచాలి విద్యార్థి స్థాయిని అడుగడుగునా అంచనావేసి పరీక్షాఫలితం తేల్చాలి. డిటెన్షన్ల పేరుతో విద్యార్థి అభివృద్ధిని ఆపివేయగూడదు. వెనుకబడిన విషయాలను పూర్తిచేసుకొనేందుకు ... స్థాయిని పెంచుకొనేందుకు విద్యార్థికి అన్ని అవకాశాలూ కల్పించాలి'

— ఇదీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకోరే అందరి ఆకాంక్ష, ఆవేదనా. కాని జరుగుతున్న దేమిటి?

విద్యావ్యాపార సాధనమైనట్టే పరీక్షలు కూడా అవినీతికి ఆలవాలమయ్యాయి. లాభార్జనాపరమైన దళారీ వ్యవస్థ వాటిల్లోనూ చొచ్చుకుపోయింది. అవినీతిపరులైన ఉద్యోగుల ఆసరాతో అది అందలమెక్కుతున్నది.

సంపాదకీయం

దానికి ప్రత్యక్ష ఉదాహరణ మొన్న మొన్న జరిగిన రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షా పత్రాలు ముందుగా వెల్లడవటం ... అంతకుముందు మెడికల్ ఇంజనీరింగు పరీక్షా పత్రాలు బజారు అమ్మకాలుకావటం.

అన్నిటికంటె ఘోరం ... దేశభద్రతకు అత్యంత కీలకమైన రహస్య పత్రాలు విదేశీ గూఢచారుల చేతుల్లో పడటం ... కేంద్ర ప్రభుత్వ వ్యవస్థలో అతి కీలక పదవుల్లో ఉన్నవారే దానికి కారణం కావటం.

— ఇదంతా చూస్తుంటే మనదేశంలో 'రహస్య'మనే పదానికి అర్థమేలేదనిపిస్తున్నది. స్వార్థపరవర్గాల పట్టు పాలనా వ్యవస్థలో ఎంత లోతుగా వేళ్ళూనుకొన్నదో దానివల్ల స్పష్టమవుతున్నది.

ఈ స్థితిలో దాని ప్రభావం పరీక్షా పత్రాలమీద పడిందంటే ఆశ్చర్యపడాల్సిందేమీలేదు.

• • •

'పరీక్షలు ఈ దేశానికొక శాపంగా పరిణమించాయి!' అని డా॥రాధాకృష్ణన్ తనరిపోర్టులో ఆవేదన వెల్లడించారు. ఎన్.సి.ఇ.ఆర్.టి వారు ప్రచురించిన 'భారత దేశంలో పరీక్షావిధానం' అన్నగ్రంథంలో శ్రీయుతులు హార్పర్, మిశ్రాలు పలు మౌలిక విషయాలు ప్రస్తావించారు.

ఎవరేమిచెప్పినా మౌలిక మార్పులకు ప్రయత్నించకుండా, ఎవరి చిత్తం వచ్చినట్టువారు ప్రయోగాలు చేస్తూ పరీక్షల్ని ప్రహసనంగా మార్చివేశారు. అపహాస్యం పాలుచేశారు.

పరీక్షా పత్రాలు బయటపడటం సర్వసామాన్యం. కాపీలుజరగటం మంచినీళ్ళ ప్రాయం. ఇన్విజిలేటర్లకు బెదిరింపులు మామూలువిషయం స్పాట్ వేల్యుయేషన్ అవకతవకలు చెప్పనక్కరనేలేదు. కంప్యూటర్ కుంభకోణాల కంపు భరింపలేనంత. దీన్ని మార్చటం అసాధ్యమా?

మనసుంటే మార్గంలేకపోలేదు. పశ్చిమబెంగాల్ విద్యాలయాల్లో రౌడీలు రాజ్యంచేస్తూ ... మూకుమ్మడి కాపీలు విచ్చలవిడిగా జరిగే రోజుల్లో అధికారానికి వచ్చిన వామపక్ష ప్రభుత్వం ... ఏడాది కాలంలో వాటన్నిటిని ఏరి పారవేసింది. ప్రశాంత వాతావరణంలో పటిష్టంగా నేడు పరీక్షలు జరుగుతున్నయ్. విద్యాలయాలు కల్లోలం లేకుండా సాఫీగా నడుస్తున్నయ్.

ఆ నిజాయితీ ... నీతి ... కర్తవ్యనిష్ఠకొరవడటంవల్లనే పరీక్షల్లో యీ అనర్థకాలన్నీ జరుగుతున్నయ్. అందువల్ల ఉపాధ్యాయులు ఏటికి ఎదురీది... అగ్ని పరీక్షకు గురయినా సరే కర్తవ్య నిర్వహణలో అచంచలంగా నిలవాలి. నైతిక విలువల పునరుద్ధరణకు నడుంకట్టాలి. విద్యాలయాల పరువు ప్రతిష్ఠలు కాపాడాలి. ప్రజల సహకారంతో పరిస్థితుల్ని చక్కబెట్టుకోవాలి.

ఈ దిక్కుమాలిన దేశంలో ఫష్టక్లాసుకు కూడా ఫలితం లేకుండా పోయింది. అడ్డదారులుతొక్కటం, అపమార్గాలు పట్టటం అతిమామూలై పోయింది! ఉన్నమేరకు విలువల్ని కాపాడుకొంటూ అవినీతికి వ్యతిరేకంగానూ, విద్యా హక్కు, పని హక్కు రాజ్యాంగ బద్ధంచేసేదానికి దృఢపోరాటం సాగించటమే సరైన చర్య. ఆవైపు ప్రజలూ ప్రభుత్వమూ కదలాలని ఈ సందర్భంగా మా విజ్ఞప్తి.

★

మార్చి 26 నుండి సమ్మెకు ఫేప్టో పిలుపు

ప్రభుత్వం దఫదఫాలుగా ఇచ్చిన హామీలు ఈనాటికి అమలు జరుపలేదు. పైగా యిప్పుడు పే రివిజన్ అంటూ ఉద్యోగులకు మాత్రమే తాత్కాలిక సహాయంయిచ్చి ఉపాధ్యాయులను మినహాయించారు.

హైదరాబాదులో 1985 ఫిబ్రవరి 24, 25 తేదీలలో జరిగిన ఫేప్టో ఫెడరల్ కౌన్సిలు పరిస్థితులు పర్యావలోకనంచేసి, చర్చలు సమీక్షించి పోరాటానికిపిలుపునిచ్చింది. ఈ దిగువ సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే 1985 మార్చి 26నుండి నిరవధిక సమ్మె చేయాలని సమావేశం నిర్ణయించింది.

1. పే రివిజన్ కమిషన్‌వేసి ఇంటీరియం రిలీఫ్ ఉపాధ్యాయులకు కూడా కల్పించాలి.

వార్తాప్రపంచం

2. ఫేప్టోకు ప్రభుత్వానికి కుదిరిన ఒడ్బందం నందలి యల్.టి.సి. ప్రొవిన్షలైజేషన్ సౌకర్యాలు, ప్రమోషన్ అవకాశాలు మొదలగు హామీలపై వెంటనే ఉత్తర్వులుయివ్వాలి.

3. స్పెషల్ టీచర్లకు టైమ్‌స్కేలుయిస్తూ శెలవు మొదలగు సౌకర్యాలు కల్పించాలి.

4. 2, 3 క్యాటగిరి ఉపాధ్యాయులకు టెస్టుతో సంబంధం లేకుండా 15 సంవత్సరముల ప్రమోషనుస్కేలుయివ్వాలి.

5. ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతములు సక్రమంగా అందుటకు, డైరెక్టుపేమెంటు సులభతరం చేయాలి. మరియు అన్నిరకాల బకాయిలు వెంటనే చెల్లించాలి.

అన్-ఎయిడెడ్ పోస్టులు ఎయిడ్‌కు అడ్మిట్‌చేయాలి. సదరు సర్వీసు పెన్షనుకు కలపాలి. అన్-ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సదరు మేనేజిమెంట్లచే ఫైనాన్స్ యిప్పించాలి.

6. రీ గ్రూపింగ్‌లో వదలివేయబడిన క్యాడర్లకు కూడా స్కేళ్ళు వర్తింపజేయాలి, దాని ననుసరించి వెలువడిన అన్ని ఉత్తర్వులు ప్రధానోపాధ్యాయులతోసహా అందరికి అమలు జరపాలి.

7. రీ గ్రూపింగ్‌లో కూడా అదనపు ఇంక్రిమెంట్లుయిస్తూ, ప్రధానోపాధ్యాయులు స్పెషలిస్టు టీచర్లతోసహా అందరికి వర్తింపజేయాలి.

8. నాన్ వెకేషన్ ఉద్యోగులకు యిచ్చిన దామాషాలలో వెకేషన్ యందలి ఉపాధ్యాయులకు కూడా ఆర్జిత శెలవు సౌకర్యం కల్పించాలి.

9. బి పి.ఇ.డి. అర్హతగల వ్యాయామోపాధ్యాయులకు రెండవ క్యాటగిరి స్కేలు యివ్వాలి.

10. 1-6-77 తర్వాత సెకండరీగ్రేడు స్కేలులో పని చేయుచున్న బి.యిడి. ఉపాధ్యాయులను అప్‌గ్రేడు చేయాలి.

11. ఉన్నత స్కేలు నిమిత్తం ఉపాధ్యాయులు పొందిన ట్రిబ్యునల్ తీర్పులు అందరికి వర్తింపజేయాలి.

12. కంటిన్‌జెన్సీ గ్రాంటు 10 శాతం ప్రకారం విడుదల చేయాలి. 1982-83 సంవత్సరంలో నిలుపుదల చేయబడిన కంటిన్‌జెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి.

13. గత మల్టిపర్‌పస్ పాఠశాలలలోని పి. జి. అసిస్టెంటులకు 900-1500 స్కేలు వర్తింపజేయాలి.

14. జూనియర్ కాలేజీలలోని అబ్‌జార్బ్‌డు స్టాఫుకు, సూపర్ న్యూమరి పోస్టులు సృష్టించి సెలక్షన్‌గ్రేడ్‌లు అమలు జరపాలి. వారి మొత్తం సర్వీసు పరిగణించాలి.

15. ఉపాధ్యాయుల పిల్లలకు యూనివర్శిటీ స్థాయివరకు ఉచిత విద్యాసౌకర్యము కల్పించాలి.

16. ప్రయివేటు విద్యాసంస్థలన్నిటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి.

17. బాల్వాడీ టీచర్లకు 5 మాసములు శిక్షణయిచ్చి సెకండరీ గ్రేడుస్కేలుయివ్వాలి.

18. ఉపాధ్యాయులకు వేసవి శెలవులలో ఓరియంటేషన్ కోర్సు నిర్వహించాలి.

19. ఉపాధ్యాయుల పిల్లలకు ఆదాయ పరిమితితో నిమిత్తం లేకుండా స్కాలర్‌షిప్పులు యివ్వాలి.

20. ఎయిడెడ్ పాఠశాలల, స్థానిక సంస్థల పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉద్యోగాలతో సమానంగా అన్నిసౌకర్యాలు కల్పించాలి.

మనమెవరం ?

— శ్రీ మన్నం చినసోమయ్య,
వావిలేటిపాడు, ప్రకాశంజిల్లా

బ్రతకలేని బడిపంతుళ్ళం కాదుమనం
బ్రతుకులేని బడుగు పంతుళ్ళం కాదు మనం
బాల మనోక్షేత్రాల-బాగుచేసి, సాగుచేసి
నవ చైతన్య బీజాలునాటి-విజ్ఞానఫలాల పండించి
చైతన్య సౌరభాలను-చిరదీప్తంగావించి
గురుపీఠం ఎక్కినట్టి...గౌరవ సంపన్నులం!
మకరందాన్నందించే...మధుర మధుర జీవులం!!
అతుకు గతుకు బ్రతుకుల్లో
నీరసించిన నిర్వీర్యులం కాదు మనం
ఉద్యమాలు నడిపిన రధులం
నడిపించిన సమర సారధులం
భావిజాతి శిల్పులం...నవ్యరూప కల్పులం!

ఫేప్టో పిలుపునసుసరించి టీచర్ల పికెటింగు

ఫేప్టో పిలుపునసుసరించి ఫిబ్రవరి 19 న పలుచోట్ల కలెక్టర్ కార్యాలయాల ముందు ఉపాధ్యాయులు పికెటింగు జరిపారు. ఆఫీసులు స్తంభించి పనికి ఆటంకం కలుగగా చాలచోట్ల అరెస్టులు జరిగాయి. అందినమేరకు వివరాలు క్రింద ప్రచురిస్తున్నాము.

విజయనగరం జిల్లా : కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన పికెటింగులో 100 మంది పాల్గొన్నారు. అందరూ అరెస్టయి, సాయంత్రం బెయిలుపై విడుదల చేయబడ్డారు. ఆ సాయంత్రం ఫేప్టో ఆధ్వర్యాన సభ జరిగింది. ప్రభుత్వ తాత్సార వైఖరి ఆ సభలో ఖండింపబడింది.

కడప జిల్లా : కలెక్టర్ కార్యాలయం ముందు పనికిఅంతరాయం కలిగిస్తుండగా పోలీసులు 200 మందిని అరెస్టు చేశారు. కన్వీనర్ శ్రీ కృష్ణమూర్తి, యస్. టి. యఫ్. నాయకులు శ్రీ విజయరామరాజు, యు.టి.యఫ్. నాయకులు శివశ్రీ, డి. రామిరెడ్డిగార్లు అరెస్టు అయిన వారిలో ఉన్నారు. సొంత పూచీకత్తులపై సాయంత్రం విడుదల చేయబడ్డారు.

తూ. గో. జిల్లా : కాకినాడలో 150 మందితో పికెటింగు జరిగింది. 130 మందిని అరెస్టు చేశారు. వారిలో 70 మంది యు. టి. యఫ్. కార్యకర్తలున్నారు. కన్వీనర్ శ్రీ మైకేల్‌రాజు, వి. సూర్యనారాయణరాజు ప్రభృతులు పికెటింగుకు నాయకత్వం వహించారు.

ప. గో. జిల్లా : ఏలూరులో 200 మందికి పైగా పికెటింగు చేసి అరెస్టు అయ్యారు. కన్వీనర్ శ్రీ కామేశ్వరరావు, శ్రీ యస్ ఆర్. పోలిసెట్టి అరెస్టయిన వారిలో ఉన్నారు.

యం. నగర్ జిల్లా : 36 మంది అరెస్టు అయ్యారు. వారిలో శ్రీ రాఘవరెడ్డి, విజయకుమార్ ప్రభృతులున్నారు. పూచీకత్తులు వ్రాయించుకొని సాయంత్రం విడుదల చేశారు.

ఆదిలాబాద్ జిల్లా : 100 మందితో పికెటింగు జరిగింది. శ్రీ రాజేశ్వరరావు (కన్వీనర్) పికెటింగుకు నాయకత్వం వహించారు. అందరినీ అరెస్టు చేశారు.

కరీంనగర్ జిల్లా : 300 మందితో పికెటింగు జరిగింది. అరెస్టు అయిన వారిలో కన్వీనర్‌తోపాటు శ్రీ టి. శ్రీనివాసరావు ప్రభృతులున్నారు.

మెదక్ జిల్లా : 50 మందితో పికెటింగు జరిగింది శ్రీ యం. ఆర్. రెడ్డి అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

కృష్ణాజిల్లా : మచిలీపట్టణంలో కన్వీనర్ శ్రీ యన్. గోపాల కృష్ణమూర్తి ఆధ్వర్యాన 100 మందితో పికెటింగు జరిగింది. 90 మంది అరెస్టుఅయ్యారు. వారిలో కన్వీనర్‌తోపాటు శ్రీ వి.రంగారావు మొదలగువారున్నారు.

గుంటూరు : 150 మందితో పికెటింగు జరిగింది. కన్వీనర్ శ్రీ లూథర్‌గారితోపాటు పలువురు యు. టి. యఫ్, ఇతర సంఘాల కార్యకర్తలు అరెస్టు అయ్యారు.

నెల్లూరు జిల్లాలో 980 మందితో మహోధృతంగా సాగిన పికెటింగు

178 మంది మహిళలతో సహా 882 మంది అరెస్టు!

యు. టి. యఫ్. పక్షాన 781 మంది అరెస్టు!

29-1-85 నెల్లూరు జిల్లా ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో అపూర్వ దినం. నింగికెగసిన కడలితరంగాల్లా ఫ్యాప్టో పిలుపుపై ప్రతిసమితి ఆఫీసు ఎదుటా ఉపాధ్యాయవర్గం పొంగిపొర్లిన దినం. అగ్రభాగాన నిలబడ్డ యు.టి.యఫ్. జిల్లాలోని తన పోరాట చరిత్రలో సువర్ణాధ్యాయం సృష్టించుకొన్నది. నెల్లూరు జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపుదెచ్చిన దినం. కార్యాలయాల్ని స్తంభింపజేసి, అరెస్టులను ఆహ్వానంగా స్వీకరించి అపూర్వచైతన్యం చాటిన దినం!

ఉపాధ్యాయినుల అపూర్వ సమీకరణ

జిల్లా ఉపాధ్యాయ ఉద్యమంలో ఎపుడూ ఎరుగని ఉత్తేజం మహిళల్లో కొట్టవచ్చినట్లు కన్పించింది. పాఠశాలలు పూర్తిగా మూసి పికెటింగుకు వస్తామని వారు పట్టుపట్టారు. 178 మంది పాల్గొన్నారు. అరెస్టు అయ్యారు. ఇది గర్వకారణం. భవిష్యత్ ఉద్యమానికి నూతన ఒరవడి. మహిళలు కోటలో 100 మంది, నాయుడుపేటలో 13 మంది, గూడూరులో 55 మంది, వెంకటగిరిలో 10 మంది పాల్గొన్నారు.

యు. టి. యఫ్. అగ్రగామి

ఎప్పుడూ ఫ్యాప్టో ఉద్యమంలో మనది 'సింహపు పాలి సొమ్ము' ఇదీ అంతే. పొదలకూరు, నాయుడుపేట, వెంకటగిరి సమితుల్లో యు. టి. యఫ్. ఏకాకిగా ఈ ఉద్యమాన్ని నిర్వహించింది. తక్కిన సంఘాలు కనుమరుగయ్యాయి. మిగతాచోట్ల 90 శాతం మంది మనవారే కావడం గర్వకారణం. కేంద్రాల వారీగా యు. టి. యఫ్. పక్షాన అరెస్టయినవారి వివరాలు చూడండి. (బ్రాకెట్లలోని సంఖ్య మొత్తం అరెస్టయిన వారిది.)

కోవూరు 87 (93), ఇందుకూరుపేట 47 (49), బుచ్చి 45 (46), పొదలకూరు 27 (27), కోట 250 (250), వెంకటగిరి 54 (54), నాయుడుపేట 106 (106), గూడూరు పట్టణం 38 (52), గూడూరు సమితి 35 (51), వెంకటాచలం 23 (40) కావలి సమితి 25 (36), కావలి పట్టణం 14 (19), ఉదయగిరి 24 (37) నెల్లూరు 6 (24).

కక్షసాధింపు చర్యల్ని ఖండించండి

జిల్లా అంతటిలోనూ పొదలకూరు,ఇందుకూరుపేట బి.డి.ఓ.లు మాత్రం పికెటింగులో పాల్గొన్నవారికి జీతం కత్తిరించారు.పొదలకూరు వారు మెమోలు సైతం ఇచ్చారు. విశేషమేమంటే రెండు సమితుల్లో టీచర్ల సమస్యలు మూలుగుతున్నాయి. ఇందుకూరుపేట యు.టి.యఫ్. ధర్నాకు సిద్ధమైవుంది. పొదలకూరు యు. టి. యఫ్. ఆ దరిదాపులకు వచ్చివుంది. సమస్యల మొగం చూడనివారు పోరాటవీరుల మొగం చూడలేరు మరి! ఇదీ అసలు రహస్యం.



ప్రత్యక్షచర్యకు ఫాక్టా నిర్ణయం

20-1-85న వరంగల్‌లో అనుబంధ కళాశాలల అధ్యాపక సంఘాల సమాఖ్య (ఫాక్టా) జనరల్‌బాడీ సమావేశం జరిగింది. జె.సి.టి.ఏ. ఆక్టా, టాక్టా సంఘాలు పాల్గొన్నాయి.

ప్రభుత్వం అధ్యాపకుల సమస్యలపట్ల చూపుతున్న నిర్లక్ష్యం ఆందోళనకరంగా వుందని సమావేశం అభిప్రాయపడింది. పోరాటం తప్పనిసరి అని భావించింది.

అసెంబ్లీ ఎన్నికలముందు సెక్రటేరియట్ ముందు పికెటింగ్ చెయ్యాలనీ, తర్వాత ప్రభుత్వ పరీక్షల బహిష్కరణోద్యమంగానీ, నిరవధిక సమ్మెగానీ జరపాలని తీర్మానించింది.

ప్రభుత్వ కళాశాలాధ్యాపకుల సంఘం ఈ క్రింది సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నది.

1) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులవలె తమకు కూడా తాత్కాలిక సహాయం అందించాలి.

2) అధ్యాపకులను స్వంత జిల్లాలో నియమించరాదు అన్న 309 జి.ఓ.ను రద్దుచేయాలి.

3) ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న ప్రైవేటు కళాశాలల క్యాడర్ ఫిక్సేషన్ చేయాలి. ఆ అధ్యాపకులను అబ్సార్బుచేసి సర్వీసు క్రమబద్ధం చేయాలి.

4) ప్రస్తుత లెక్చరర్లకు, ప్రమోషన్ పొందిన లెక్చరర్లకు మధ్యగల వేతనాల వ్యత్యాసాలు తొలగించాలి.

5) విశ్వవిద్యాలయాలలోవలె తమకూ ప్రమోషన్‌లలో మెరిట్ స్కీము ఒకటి రూపొందించి ప్రవేశపెట్టాలి. ఆటోమేటిక్ ప్రమోషన్ సౌకర్యం 8 సం॥ సర్వీసుగల వారందరికి కల్పించాలి.

ఫిజికల్ డైరక్టర్లపై పిడుగుపాటు

జూనియర్ కళాశాలలోని ఫిజికల్ డైరక్టర్లు పోస్టు గ్రాడ్యుయేషన్ వుంటే డిగ్రీ కళాశాలలకు ప్రమోషన్ పొందే సౌకర్యం జి. ఓ. యం. యస్. నెం. 2123 విద్య (హెచ్) తేది 11.12-70 మేరకు వుంది. ఈ విధంగానే ఎం. ఏ. అర్హతలతో అనేకమంది ఇటీవలిదాకా ప్రమోషన్ పొందారు. కానీ ప్రస్తుతం జి.ఓ.యం.యస్. నెం. 491 విద్య (హెచ్) తేది 16-11-84 వచ్చి ఫిజికల్ డైరక్టర్ల పాలిట అశనిపాతమయింది. దీని ప్రకారం యు. జి. సి. స్కేలు పొందాలంటే డిగ్రీ కళాశాలల ఫిజికల్ డైరక్టర్లకు యం.పి.ఇడి లో ఎక్కువ మార్కులతో సెకండుక్లాసు వుండాలి. ముందే ప్రమోషన్ పొందినవారికి సూత్రం వర్తించదు. కానీ ప్రమోషన్ కొరకు ఎదురు చూస్తున్న వారికి వర్తించితీరుతుంది. ఫలితం తమ భవిష్యత్తు వీరికి అయోమయంగా అయిపోతున్నది. కాబట్టి ఈ నిబంధన తీసివేయాలని, లేదా ప్రమోషన్ ఎం. ఏ. అర్హతపై ఇచ్చి జూనియర్ లెక్చరర్లకు యం. ఫిల్ అర్హతవలె తర్వాత సంపాదించుకొనే అవకాశం కల్పించాలనీ నెల్లూరుజిల్లాలోని జూనియర్ కళాశాలల ఫిజికల్ డైరక్టర్లు కోరుతున్నారు.

సమ్మెకు గజిటెడ్ లెక్చరర్ల నిర్ణయం

ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుండి డిగ్రీ కాలేజీలకు ప్రమోషన్ పొందిన తమ సమస్యలు ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఉన్నత విద్యాశాఖ పెడచెవిని పెడుతున్నదని ప్రభుత్వ గజిటెడ్ లెక్చరర్ల సంఘం ఆందోళన వెలిబుచ్చుతున్నది. రాష్ట్రంలో ఇంకా 19 కాలేజీల్లో పార్టుటైం లెక్చరర్లతో కాలక్షేపం చేయించటం, యు.జి.సి. వేతన సౌకర్యం, ప్రైవేటు కాలేజీలలోగల అర్హతల వర్తింపు, సర్వీసు కమిషన్ ద్వారా నియమితులైన వారికి వేసవి జీతాలు, సర్వీసు రెగ్యులరైజేషన్, సెలక్షన్‌గ్రేడు, ప్రమోషన్ గ్రేడు సౌకర్యం వంటి తమ కోర్కెలతోపాటు కళాశాలల్లో కనీస సౌకర్యాలు కావాలని కూడా వీరు డిమాండు చేస్తున్నారు.

ఫిబ్రవరి 11న సచివాలయం ఎదుట పెద్దయెత్తున ధర్నా జరిపాక మార్చి 15 నుండి వీరు సమ్మెకు సమయత్తమవుతున్నారు. ఇది ఇలా వుండగా ఫిబ్రవరి 7న చర్చలకు రావల్సిందిగా ఉన్నత విద్యాశాఖవారు తమకు తిరిగ్గా 9న తేదీ అందేలా ఆహ్వానం పంపారని వీరు తెలుపుతున్నారు. ఎంతైనా ఉన్నత విద్యాశాఖ కదామరి!

★

ఐక్యఉపాధ్యాయ మాసపత్రిక

యాజమాన్యం, తదితర వివరాలు

(ఫారం IV, నిబంధన 8 క్రింద)

1) ప్రచురణ స్థలం : విజయవాడ
2) ఎంతకాలానికొకసారి ప్రచురణ : నెలకొకసారి
3) ముద్రాపకుని పేరు : మైనేని వెంకటరత్నం
జాతీయత : భారతీయుడు
చిరునామా : పాలపర్తివారి వీధి
: విజయవాడ-2
4) ప్రచురణకర్త పేరు : మైనేని వెంకటరత్నం
జాతీయత : భారతీయుడు
చిరునామా : పాలపర్తివారి వీధి
: విజయవాడ-2
5) పత్రిక యాజమాన్యం : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పక్షాన నడుపబడుతున్నది.

పైన పేర్కొన్న విషయాలన్నీ వాస్తవాలు

(సం.) మైనేని వెంకటరత్నం
ప్రచురణకర్త

కథలు గేయాలు

అంజీ - అవార్డూ

— 'రత్నం'

'అంజికి అవార్డు వచ్చింది. నేషనల్ అవార్డు! ఆదర్శోపాధ్యాయుడి అవార్డు!'

— పత్రికల్లో అవార్తచూడగానే ఆటంబాబు పేల్చినట్టయింది మిత్రులమధ్య.

'అంజి కేమిటి? అవార్డేమిటి?' –చాలా సేపటిదాకా నమ్మబుద్ధి కాలేదు వాళ్ళకు.

కళ్ళు చికిలించిచూశారు...మళ్ళీమళ్ళీ పత్రికల్లోకి.

తమ సహోపాధ్యాయుడు అంజే!

ఊరూ...పేరూ...స్కూలూ...బాక్సుగట్టిమరీ అచ్చయిఉంది.

ఇక నమ్మకేంజేస్తారు?

'కాకా... బాకా... ఘోరం... ఖారం!' అరవనే అరిచాడు శాస్త్రి...అసహనంగా.

'ఈ దేశంలో ఎన్ని విచిత్రాలు జరగటంలేదు... అందులో ఇదొకటి!' అతి సామాన్యమన్నట్టు వ్యాఖ్యానించాడు శర్మ ... నిట్టూరుస్తూ.

'మొత్తానికి మనవాడసాధ్యుడు!' — ఓ కామెంట్ పారేశాడు నారాయణ... ఆ దుమారానికి మంగళాంతం పలుకుతూ.

ఎవరేమనుకుంటేనేం... అంజికి మాత్రం అవార్డు వచ్చింది..

సామాన్యుడు అసామాన్యుడయింతర్వాత... అతని జీవితం లోని ప్రతిఘటనా కథే అవుతుంది.

'అగ్గిపుల్లా...కుక్కపిల్లా...సబ్బుబిళ్ళా' కవితా వస్తువులయినప్పుడు... అంజీ... రాంజీ... చింపాంజీ ఎందుకు కథావస్తువులు కాగూడదు!

అందుకే యీకథ... అంజి కథ... అవార్డుకథ!

* * *

అంజి అసలుపేరు ఆంజనేయులు... వీరాంజనేయులు!

'అంజి' అనేది అతని ముద్దుపేరు.

మళ్ళీ అదో పిట్టకథ.

అంజి అంటే అరవంలో 'అయిదు'

ఆ సంఖ్య అంటే అంజికి అతిఇష్టం. అది కలిసొచ్చేసంఖ్య అట!

'ఓ అయిదు గుమాస్తాకు పారేస్తేపోలా... ఈ సంఘాలూ- చట్టుబండలూ ఎందుకు?' అనేవాడు సంఘంలో సభ్యుడిగా చేరమంటే.

'తలా అయిదూ పారేయండి... అరియర్లన్నీ ఈ బిల్లులో కలిసేట్టుచూస్తాను' — అంటూ సిద్ధమయ్యేవాడు... డి.ఏ.లు పెరిగినప్పుడూ...కొత్త జీతాలు వచ్చినప్పుడూ.

ఏ పనికయినా 'అయిదు...అయిదు' అనేవాడు.

ఆ అయిదుల్తో జిల్లాపరిషత్ ఆఫీసులో అతని పలుకుబడి పెరిగిపోయింది. ధరల్తోపాటు... ఆ అయిదు మరో అయిదురెట్లు పెరిగి...ప్రస్తుతం అతనిరేటు ఐదైదులు. ఆఫీసులచుట్టూ...వారానికి అయిదుసార్లు ప్రదక్షిణలుచేయటం అతని కలవాటు. అందుకని అతని పేరు 'అంజి' అని సార్థకమయింది.

మరి కులమేపనిచేసిందో... గుణమేనచ్చిందోగాని అతనంటే చైర్మన్‌కు గురి! చైర్మన్‌గారి దృష్టిలో అంజి కవి... పండితుడు... సంఘసేవకుడు... ఆదర్శఉపాధ్యాయుడు!

చైర్మన్ కొత్తగా ఎన్నికయినప్పుడు... సన్మాన సభలో అంజి చదివిన 'పద్యరత్నాలూ' ఆకాశానికెత్తుతూ అనర్గళంగా సాగిన ఆ పొగడ్తలూ అమితంగా ఆకర్షించి ఆత్మీయుణ్ణి చేసినవ్. అంతరంగికుడిగా మార్చినయ్.

ఆ పద్యరత్నాలు అందమైన ఫ్రేమ్‌లో అందరికీ కనిపిస్తయ్ అంజిఇంట్లో. అప్పుడు శాలువాకప్పిన ఫోటో పెద్దసైజులో అందరికి దర్శనమిస్తుంది. చైర్మన్ ఆరోగ్యవార సందర్భంలో వీధులూడుస్తూ వుంటే ఆయనపక్కనే చీపురుకట్ట పట్టుకొని ఫోజిచ్చిన ఫోటో ఆనాటి పత్రికలో కూడా పడింది. దానితో కావాల్సినంత పబ్లిసిటీ.

ఇంతకీ అంజి హైస్కూల్లో ఓ సెకండరీ గ్రేడ్ ... పంతులు! బడిపంతులుగా అతని లీలలు చెప్పాల్సివస్తే మళ్ళీ బోలెడన్ని.

* * *

రోజూ లేటు కావడంతో ఫస్ట్ పీరియడ్ పాఠం ఎగిరిపోతుం దేది అంజికి.

హెడ్మాష్టరు సంజాయిషీ అడిగి అడిగి విసిగిపోయాడు.

చర్య తీసుకుందామంటే ... అమ్మో ... భయం!

పిల్లలెందుకూరుకుంటారు.

'మాకు మూడు నెలలయినా ఒక్క ఇంగ్లీషు పాఠం కూడా కాలేదని' కాకి గోల మొదలెట్టేరు.

ఇక సహించలేకపోయాడు హెడ్మాస్టరు,

'ఏమయ్యా...రోజూ లేటేనా! సికిదో అలుసయిపోయింది ఇక ఊరుకోను. అసలే డిటెన్షన్లు ఎత్తేశారు. ఇంటిగ్రేటెడ్ సిలబస్ పూర్తి చేయాలంటే ధరోగా ప్రిపేర్ కావాలి. నువ్వు పాఠం చూసుకొని వచ్చినట్టే కన్పించవు. టీచింగ్ నోట్సు చూపించనేలేదు. కాంపోజిషన్ కట్టలు అలాగే ఉన్నాయి. ఇన్స్పెక్షనేమో దగ్గర పడింది. ఇంత బద్ధకమైతే ఎలా?' థాం ... థూం ... అంటూ ఎగిరేడు.

ఇన్స్పెక్షన్!

తనకు తెలియనిదా అది? పాతికేళ్ళ అనుభవముంది దానిలో తనకు.

తాను చిక్కుతాడా ?!

మళ్ళీ బుల్లి ఉపాయాలు!

ఇన్స్పెక్షన్ దగ్గరపడగానే ఆ నెల లెసన్ ప్లాను పది పేజీలు

రాసేవాడు నీటుగా.

అది సరికొత్త బొండు బుక్కు.

దానిమీద ఎర్రసిరాతో 'బుక్ నెంబర్ 2' అని కొట్టవచ్చినట్టు చెక్కేవాడు.

"బుక్ నంబరు వన్ ఏదీ ?" అడిగేవాడు ఇన్‌స్పెక్టరు.

"సారీ... మరిచా... సాయంత్రం చూపిస్తా" అనేవాడు అంజి.

ఆ పరీక్షకుడికి అది గుర్తుంటుందా... పాడా ?

ఆ గండం అలా గడిచేది.

మళ్ళీ కాంపోజిషన్లు !

ఆ రాత్రంతా కష్టపడి అయిదు పుస్తకాలంటే... అయిదు పుస్తకాలు దిద్దేవాడు... ట్యూషన్ పిల్లలవి.

అప్పటికప్పుడు అవన్నీ రీరైట్ చేయించి... అవీ సరిజేసేవాడు ఎర్రసిరాతో.

ఆ అయిదూ పెట్టేవాడు ఇన్‌స్పెక్టరు ముందు.

'క్లాసులో అరవైమంది పిల్లలుంటే అయిదేనా !' అన్నట్లు చూసేవాడు ఆ పరీక్షకుడు.

"వెధవలు ... వారంనుండీ మొత్తుకుంటున్నాను. తెస్తేనా!" అని పిల్లలవంక ఉరిమి చూసేవాడు.

అసలే చండామార్కుడు.

ఆపైన కాల్చేసేటట్టుండే ఆ చూపు !

కిక్కురుమనకుండా కళ్ళప్పగించి కూర్చునేవాళ్ళు క్లాసు పిల్లలు.

—అలా గడిచేది ఇన్స్పెక్షన్.

రిమార్కు మాత్రం గుడ్... వెరీగుడ్... వెరీవెరీ గుడ్ !

స్టాఫ్ మీటింగులో ఇన్స్పెక్టర్ ద్వారా అంజికి వచ్చే ఆ రిమార్కులు విని అవార్డుకి రికమెండ్ చేద్దామనుకున్నాడు డి.ఇ.ఓ. పైగా కవి... సంఘసేవకుడు... మాటకారి. ఆ మెరిట్లన్నీ చూసి ఉబ్బిపోయాడాయన.

అలాంటి ఘటికుడు మనవాడు.

ఇక పేపర్లు... పరీక్ష పేపర్లు: మళ్ళీ అది ఓ విచిత్రకథ.

* * *

మన అంజిది పేజీల లెక్క.

బెత్తెకు ఐదు... మూరకు పది !

అరగంటలో దిద్దేసేవాడు ఆరువందల పేపర్లు.

హెడ్మాస్టరు ఊరుకొంటేగా... కరెక్షన్ ఎలా ఉందో చూద్దామని ఓ కట్ట విప్పిచూశాట్ట.

అది సోషల్‌స్టడీస్ ఆన్సర్‌బండిల్.

మొదటిపేపరే ఆయన కంటబడింది.

గోదావరిని గురించితప్ప...ఆ పేపర్లో ఏమీలేదు.

అసలది ఓబిట్టు క్వశ్చన్. దానికి రెండే రెండు మార్కులు.

చూస్తున్నకొద్దీ అదిరిపోయేడు ఆతలకాయ పంతులు!

'అబ్బొబ్బొగోదావరో...అమ్మొమ్మొగోదావరో!'

— మొదటిపేజీనిండా అదే రిపిటేషన్

దానికి కింద నుంచి పైదాకా ఓ పెద్ద రెడ్‌రైట్ మార్కు.

మార్జిన్‌లో ఐదుమార్కులు !

— రెండో పేజీ తెరిచాడు.

'బ్రిడ్జిమీదరైలు...రైలంటే రైలా?

దడదడా...బడబడా...దడదడా...బడబడా!'

ఆ పేజీ నిండా అదే!

దానికి ఓ పెద్దరైటు మార్కు.

మళ్ళీ మార్జినులో పదిమార్కులు!

— మూడో పేజీ తిప్పేడు

చిన్నచేపలు...పెద్దచేపలు...బుల్లిచేపలు...చిట్టిచేపలు!

ఆజవాబుకింకో పదిహేను!

— ఇక ఆఖరు పేజీ

'ఎండపడితేచాలు...కొందమత్స్యాలో జాలు!

తళతళా...మిలమిలా!

తళతళా...మిలమిలా!

— ఆ కవిత్వానికి మళ్ళీ ఓ ఇరవై

మొత్తం ఏభై! నూటికి ఏభై!

— ఆ మార్కులూ... ఆ దిద్దుడూచూసి తల తిరిగిపోయి 'మిస్టర్ అంజీ!' అని ఒక్కగావుకేక పెట్టేట్ట హెడ్మాష్టరు...బిల్డింగ్ అదిరిపోయేట్టు.

'సారీ...ఓవర్‌సైట్! అయినా... ఆ కవిత్వం !' నసిగేడట అంజి

'కవిత్వం లేదు ... కపిత్వం లేదు ... సరిగ్గా దిద్దు!' విసిరి కొట్టేడట అంజివైపు ఆ బండిల్.

'ఎంత హెడ్మాస్టరయితే మాత్రం ... అంత పొగరా ? మీదికి బండిల్ విసురుతాడా !' ...అప్పటికప్పుడు పరిషత్ ఆఫీసుకు వెళ్ళి హెడ్మాస్టరుకు బదిలీ ఆర్డర్ తెచ్చాట్ట !

ఇదీ అంజి ఘనకార్యాల కథ ...

అంతటితో కథ పూర్తయితే రక్తి ఎలా కడుతుంది ?

ఆ రోజు సెప్టెంబరు 5 ... ఉపాధ్యాయ దినోత్సవం

అంజి ఢిల్లీకి వెళ్ళేడు ... అవార్డు అందుకోటానికి

ఆ వారంలోనే స్కూల్లో అతని సన్మాన సభ !

దానితోపాటు బదిలీ అయిన హెడ్మాస్టరు వీడ్కోలు సభ !

'అంజి మహాకవి...చైర్మన్‌ను పొగిడిన ఆ పద్యరత్నాలూ .. అవీ ... ఓహ్ !' — మెచ్చుకున్నాడు ఆ సన్మాన సభలో తెలుగు పండితుడు శాస్త్రి.

'అంజి సంఘసేవకుడు ... ఆ చీపురు కట్టా...ఆ ఫొటో!' — పొగిడేశాడు సోషల్ మాస్టరు శర్మ.

'అంజి సార్థక నామధేయుడు ... సాక్షాత్తూ అంజనేయస్వామి !' — భజన చేశాడు డ్రిల్లుమాష్టరు నారాయణ.

అవి పొగడ్తలో ... తెగడ్తలో అర్థంగాక అక్కడున్నవాళ్లు ఆదే పనిగా చప్పట్లు మాత్రం కొట్టేరు.

హెడ్మాస్టరును గురించి మాత్రం ఏదో చెప్పేరు ... నామ మాత్రంగా !

ఎందుకో తెలుసా !

'అంజి ... చైర్మన్ ... బదిలీలు ... అమ్మో!' ... ఇవీ వారిగుండె దిగుళ్ళు !!

•—•

యు.టి.యఫ్. ఆధ్వర్యాన అకడమిక్ సెల్

విద్యా సంబంధమైన విభాగమును స్థాపించు విషయము చర్చించుటకై యు టి యఫ్ ఎ. వి. శాఖాలలో ఫిబ్రవరి 10న ప్రాథమిక సమావేశం జరిపింది. కొత్త భవనంపై హాలు నిర్మాణము జరిగిన వెంటనే "విద్యా సంబంధ విభాగము" పని ప్రారంభిస్తుందని యు. టి. యఫ్. అధ్యక్షులు శ్రీ డి. రామిరెడ్డి తెలియజేశారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించు విధానాన్ని తెలియజేయవలసిందిగా విద్యావేత్తలను ఆహ్వానించారు.

యు.టి.యఫ్. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామిగారు మాట్లాడుతూ "విద్యాసంబంధ విభాగము"ను ప్రారంభించాల్సిన అవసరాన్ని ... సాగిన ఆలోచనల్ని వివరించారు. అది యు. టి. యఫ్. కార్యాలయ ఆవరణలో జరుగబోతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం జేసారు. దానిని పరిశోధనకు కూడా ఉపయోగించవచ్చని తెలియజేసారు. సమాజానికి ఉపయోగపడే ఈ నిర్మాణాత్మక కార్యక్రమానికి సహకరించవలసిందిగా విద్యావేత్తల్ని కోరారు.

ఉస్మానియా యూనివర్సిటీ విద్యాశాఖ ప్రొఫెసర్ ఈశ్వరరెడ్డి గారు "విద్యాసంబంధ విభాగాన్ని" ఏవిధముగా స్థాపించాలి, ఎలా నడపాలి అనే విషయాల్ని స్పష్టంగా వివరించారు. ప్రధానంగా మొత్తం విద్యా విధానానికి సంబంధించిన సమాచారాన్ని "విద్యా సంబంధ విభాగము" సేకరించాలని వారుచెప్పారు. "డేటాబ్యాంకు"ను స్థాపించాలని దానిని నిర్వహించే యంత్రాంగం ఉండాలని దానిని వివరించేవారుకూడా ఉండాలనీ తెల్పారు.

ఏఏ విభాగాలలో యింకా అభివృద్ధి పరచగలమో గమనించి, విశ్లేషించవలసిన అవసరం పరిశోధకునిపై వున్నదని తెలియజేశారు. విద్యా సంబంధ సర్వే మరియు పరిశోధన నిరంతరము జరుగుతూ వుండాలని, దేనికి ఎక్కువ ప్రాధాన్యత యివ్వాలి అనేది భౌతికంగా, ఆర్థికంగా, సామాజికంగా మనకువుండే వనరులపై ఆధారపడి వుంటుందని అన్నారు.

"విద్యావిభాగము" క్రొత్తగా సేకరించిన విషయాలను అధ్యాపకులు తెలుసుకోవటం అవసరమనీ, విద్యాభివృద్ధికి జరుగు కార్యక్రమములో పాలుపంచుకోవటానికి అధ్యాపకులను కార్యోన్ముఖులను చెయ్యాలని ఉద్బోధించారు. ఉపాధ్యాయులు వారి విద్యా ప్రమాణాల్ని, నిపుణతల్ని అభివృద్ధిపరచుకోవలసిన అవసరాన్ని కూడా తెలియజేసారు. ఈ విషయములో "విద్యా విభాగము" ఎక్కువ నిర్మాణాత్మకముగా పనిచెయ్యాలని స్పష్టపరిచారు.

ఈ "విద్యా విభాగము" పాఠ్య పుస్తకాలను తయారు చేయుటకు ప్రాధాన్యతను యివ్వాలని మరియు యునెస్కో, యస్ సి.ఇ. ఆర్.టి, యస్. సి. ఇ. ఆర్. టి, యు. జి. సి, విశ్వ విద్యాలయాలు, స్వచ్ఛంద సేవా సంస్థలతో సంబంధాలు పెట్టుకోవలని సూచించారు.

తెలుగు అకాడమీ డైరక్టరు శ్రీ వెంకారెడ్డిగారు మాట్లాడుతూ సైన్సు, టెక్నాలజీలు త్వరత్వరగా అభివృద్ధి చెందుతున్నాయని, వాటి విషయ సేకరణ ఎప్పటికప్పుడు జరుగుతూ వుండాలని, దానిని బట్టి పాఠ్యాంశాలను మార్చుతూ వుండాలని ప్రత్యేకంగా సైన్సు, లెక్కలలో జరగాలని పేర్కొన్నారు.

ఆర్థిక, సాంఘిక సమానత్వములు విద్యా విధానాన్ని నడిపించేవిగా వుండాలనే నిర్వాహకుల అభిప్రాయాలతో ఏకీభవిస్తూ ఉపాధ్యాయులు పిడివాదులుగా వుండరాదని హెచ్చరించారు. విద్య అనేది ఏక పక్షంగా వుండేది కాదని, మనమందరము శాస్త్రీయ దృక్పధాన్ని అలవరచుకోవాలని విద్యా ప్రమాణాలను పెంచటానికి అధ్యాపకుని తయారు చేయుట కూడా ఒక భాగమేనని, అందువల్ల వారికి ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుకున్న అన్ని రంగాలలోని విషయాలను తెలియజేయుటకై ఓరియంటేషన్ క్లాసులు నిర్వహించాలని అన్నారు.

యాంత్రికంగా, నిర్లిప్తంగా, నిస్తబ్ధంగా వుండే విధానాలవల్ల జరిగే క్షీణదశకు వ్యతిరేకంగా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సలహా ఇచ్చారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, అజాగ్రత్తగా వుంటే నిర్వాహకుల పేరు ప్రతిష్టలు దెబ్బతింటాయని సూచించారు. మార్గదర్శకమైన 'విద్యావిషయ విభాగాన్ని' యు టి యఫ్ నిర్వహించటాన్ని హర్షించారు. ప్రభుత్వ సంస్థలనుండి తగు సహకారము విద్యా సంబంధ విషయాలకు అందిస్తామని హామీ యిచ్చారు.

అంతకు ముందు శ్రీ సి. రామయ్యగారు మాట్లాడుతూ, యు. టి.యఫ్. ప్రారంభించిన "విద్యా విషయ విభాగము"యొక్క అవసరాన్ని నొక్కి చెప్పారు. ఉపాధ్యాయులు వారి సమస్యల కొరకు పోరాడటంతో పాటే అభివృద్ధికర కార్యాలలో పాల్గొనవలసిన అవసరాన్ని వివరించారు. అది ఉపాధ్యాయులకు సమాజంలో విలువ పెంచుతుందని ఉద్ఘాటించారు.

యస్.సి.ఇ.ఆర్.టి.కి చెందిన శ్రీ రమణారెడ్డి మరియు ఉస్మానియా యూనివర్సిటీ డాక్యుమెంటేషన్ అధికారి శ్రీ సందీప్, అధ్యాపకసంఘ నాయకులు శ్రీ సి యస్ చారి, శ్రీ డి విజయప్రసాద్, శ్రీ బి సత్యనారాయణగార్లు ఈ విషయంలో శక్తియుక్తులా సహకరించగలమని తెలియజేశారు.

సందేశం!

— శ్రీ హరిశంకర్, యం. ఏ. పాతర్లపాడు, ఖమ్మం.

చెన్నుపాటి కలలు నిజమై
సమైక్యత విజయధ్వజమై
సమస్యల వలయం ఛేదిద్దాం!
సరభసగతి పురోగమిద్దాం !!

అదె...అదె... యు టి.యఫ్ ఝండా
పీడితుల కందరికండా
బఢో...బఢో...ఆగేబఢో!
కదం పదం కలిపి ఆగేబఢో !!

వింత ఉత్తర్వులు వితండపు అభ్యంతరాలు

పే ఫిక్సేషన్ వస్తేచాలు చిత్తూరు జిల్లా లోకల్ ఫండ్ ఆఫీసు వారికి కోటి అభ్యంతరాలు పుట్టుకొనివస్తాయి. ఎంత స్పష్టమైన జీ. వొ. అయినా సరే ఏదో ఒక పేచీ వుండవలసిందే. అన్నీ సమకూరి కటాక్షం వర్షించిందా ఏమైనావీరుచేస్తారు. దీనికి జీవోలు, రూల్సు ఏమాత్రం అడ్డురావు. తరువాత రికవరీలు. వస్తేరానీయండి అనుభ వించేది అయ్యవార్లు. తమకు ముట్టిందాన్ని ముట్టుకోనివారెవరూ వుండరుకదా. దీనికి జి. ప. వారి తలతిక్క వ్యవహారం తోడైతే చెప్పవలసిందేమిటి? ఆడింది ఆట పాడింది పాట. చూడండి-

గ్రేడు 2 పండితులకు గ్రేడ్ I స్కేలు ఇవ్వడంలో పైస్టేజీలో వేతనం నిర్ణయించడానికి అభ్యంతరం దేనికివచ్చింది!

హైస్కూళ్ళ ప్రధానోపాధ్యాయులకు 900 - 1500స్కేలులో ఫిక్సేషన్ చేసేటప్పుడు నవంబరు ఇంక్రిమెంటు పాత స్కేలులో

ఇచ్చి ఆ తర్వాత కొత్తస్కేలుకు రావాలి. చెయ్యలేదు.

విశేషమేమంటే రీగ్రూపింగు స్కేళ్ళలో 1-12-82కు పేఫిక్సేషన్‌చేసి కొత్త స్కేళ్ళలో డిశంబరు ఇంక్రిమెంటు మంజూరు చేశారు మహానుభావులు. ఇవ్వాల్సింది ఇవ్వరు, ఇవ్వకూడని దాన్ని ఇస్తారు.

ఇంకా విచిత్రం వింటారా? తమ ఆర్.సి నెం. D4/3018/80 తే 31-10-84లో 1076, 77, 78, బ్యాచీల సెలక్షన్ గ్రేడు ఫిక్సేషన్ రు. 200-240 స్కేలులో (1969 స్కేళ్లు!) చేశారు. 1-4-76 నాటికి 1969 స్కేళ్ళెక్కడివయ్యా అంటే అది అంతే మరి! కనీస విజ్ఞతలేకుండా ఇలా ఫిక్సేషన్ చెయ్యితడిపాక చేయించు కొని రికవరీలకు బలిపశువులవుతున్నవారు టీచర్లు.

సెకండరీగ్రేడు పోస్టులలో నేరుగాచేరిన బియిడిలకు ఒక అదనపు ఇంక్రిమెంటు ఇవ్వడం చట్టం. చిత్తూరు జి. ప. లో రెండు ఇద్చారు. మేల్కొని తప్పుచేశామన్నారు. తమ ఆర్. సి. నెం. 9840/84 D 8 తే 18-12-84 ఉత్తర్వులో రెండూ కత్తిరించి సున్నా చుట్టారు! విపరీతమంటారా? వితండమంటారా?

దేశమంతా తాత్కాలిక పెన్షన్ ఇస్తున్నారు. చిత్తూరు జిల్లా వారికి పూజ్యం! విద్యాసంవత్సరం మధ్యలో బదిలీలు చెయ్యకూడదు' బినా జనవరి 22న మదనపల్లెనుండి చింతపర్తికి బదిలీచేశారు! అంతటితో అయితే విచిత్రమేముందీ అసలా చింతపర్తిలో ఖాళీలేదు!

నెల్లూరు జి. ప. లో ప్రధానోపాధ్యాయులే నాన్ టీచింగువారి క్యూడా శెలవులు మంజూరుచేస్తారు. కాని చిత్తూరులో పరిషత్ వారే చెయ్యాలని నియమం!

ఇంతకన్నా ఘోరం చూడండి ట్రెజరీలున్నచోట పనిచేసే ప్రధానోపాధ్యాయులు ట్రెజరీవద్దచేరి అన్ని పాఠశాలల చెక్కులు బట్వాడా చెయ్యాలి. తపాలా బంట్రోతుచాకిరీ సైతం వారివిధి అన్నమాట.

ఆడిటర్ మహాశయులు పంచాయితీ ఎరండులీవు ఇష్టంవచ్చి నంత ఇవ్వడం, కాదంటే కత్తిరించడం ఇక్కడ చిర సంప్రదాయం! ఎఫ్. ఆర్. అనబడేది వీరికి గిట్టితే ఒట్టు.

1969 స్కేళ్ళలో బియిడిలకు జరిగిన వేతన సవరణను నిరంకుశంగా నిషేధించడం ఇక్కడ ఆడిటర్లకే చెల్లింది.

ఇవండీ వ్యవహారం! అయితే వినండి ప్రభువులవారి పల్లకి అన్ని కాలాలూ మోస్తారు టీచర్లనుకుంటే పొరపాటు. వాళ్ళూ పిడికిలి బిగిస్తారు. తొందరపడకండి. ముందున్నది ముసళ్ళ పండగ! అంటూ ఈ అధికారవర్గాన్ని హెచ్చరిస్తున్నది. యు. టి. యఫ్. ఖబడ్దార్!

కుళ్ళతోటలు

అనగనగా ఒక కోవూరు. అందులో సుశీలమ్మ అనే యమదూత యాజమాన్యంలో ఒక అప్పర్ ప్రైమరీ స్కూలు. అక్కడ ధనమ్మ, సూర్యకుమారి అనే అభాగ్య ఉపాధ్యాయినులిద్దరు. వీరిని కొట్టి, తిట్టి, నీచంగా హింసిస్తున్నది. రౌడీలచేత దౌర్జన్యం చేయిస్తూ ఇంటిపైకి దాడి చేయిస్తున్నది. దీనిపై శ్రీ డి. రామిరెడ్డిగారు యస్‌పి. గార్కి ఫిర్యాదు చేశారు. అయినా ఆమె వెనుకటి గుణం మానలేదు. చివరకు జైలుపాలైంది. ఈ పగపట్టిన పాము ఏమి చేస్తుందో అని టీచర్లు భయపడుతున్నారు. "సుశీలమ్మగారూ! ఒక్కసారి వరకట్నపూడి, కచ్చి వెంకయ్య స్కూళ్ళకెళ్ళి యు.టి.యఫ్ ఏమిటో తెలుసు కొనిరండి" అని నెల్లూరుజిల్లాశాఖ హెచ్చరిస్తున్నది. "ఈమె చర్యల్ని అందరూ ఖండించండి. ఈమెనుండి టీచర్లకు విముక్తి కల్పించండి." అని కోరుతున్నది.

ఆత్మకూరు సమితి బండారుపల్లి టీచరు శ్రీమతి యస్ జయమ్మ గారిపై దుర్భాషలతో బొమ్మిరెడ్డి రామచంద్రారెడ్డి దౌర్జన్యం చేశాడు. నీచంగా హరిజన కులం పేరుపెట్టి తిట్టినాడు. ఆడవాళ్ళచేత కొట్టిం చాడు. చిన్నపిల్లలను అల్లరిచేయకుండా గదిమినందుకు ఇంతపని చేశాడు. చివరికి అరెస్టయినట్టు తెలిసింది. ఇదిచాలదు. శాశ్వతంగా బుద్ధిరావాలి. (—)

ప్రశ్నోపనిషత్తు

— 'ద్యుమణి' చించినాడ, ప. గో. జిల్లా.

'విశ్వామిత్రా...వందనం!'
'నారదా...శుభం...శుభం!'
'స్వామీ...మీ త్రిశంకు స్వర్గంలో
తగ్గినట్టున్నారే కొందరు?
'నీకు తెలియదా...కొందరు భూమికి పంపబడ్డారు!
'వచ్చారే...అదుగో స్పెషల్ ఉపాధ్యాయులు!'

ప్రశ్నోత్తరాలు

నిర్వహణ : 'స్వామి'

శ్రీ ఎ. వెంకటయ్య, ముదకపల్లి, నిజాంబాద్.

ప్రశ్న :- గ్రూపు ఇన్స్యూరెన్సు పథకాలలో ప్రతినెల చెల్లించ వలసినది గరిష్టవేతనముపై అంటేఏమిటి? నాస్కేలు రు. 530-850 నెలకు రు. 10/- చెల్లిస్తున్నాను. సమంజసమేనా?

జవాబు :- జి.ఓ.యం.యస్. నెం. 293 తేదీ 8-10-84 ప్రకారం ఉద్యోగులు నాల్గు గ్రూపులుగా చేయబడిరి. గరిష్ట వేతనం రు. 1700 పైనగలవారు ఎ, రు. 1200 ఆపైనగలవారు బి, రు 800 ఆపైనగలవారు సి, రు. 800 లోపువారు డి గ్రూపులుగా చేయబడిరి. మీ స్కేలు రు. 530-850లో 850 గరిష్ట వేతనం అనగా స్కేలులో చివరిజీతం గరిష్టవేతనం అవుతుంది. దీనినిబట్టి 850 వేతనం సి. గ్రూపు అవుతుంది. అందుచేత మీరు నెలకు రు. 20/- చెల్లించాలి. పూర్తి వివరాలకు 84 డిశంబరు ఐక్యఉపాధ్యాయ పత్రిక లోని జి ఓ. నియమనిబంధనలు శీర్షిక చూడండి.

శ్రీ జి యస్. ప్రసాద్ పాలకొల్లు, ప. గో.

ప్రశ్న :- 1976కు ముందు కుటుంబనియంత్రణ ఆపరేషన్ చేయించుకొని ఆ తర్వాత సర్వీసులో చేరిన వారు ప్రోత్సాహక ఇంక్రిమెంటు పొందుటకు అర్హులా?

జవాబు :- మీరు ముందే ఆపరేషన్ చేయించుకున్నారు. కాబట్టి ఇంక్రిమెంటు ఇచ్చి ఎలా ప్రోత్సాహపరచాలి? దేశభక్తితో మీరు చేసిన త్యాగాన్ని డబ్బుతో కొలచి అవమానపరచడం ప్రభుత్వానికి యిష్టంలేదు కాబట్టి ఇవ్వరు.

శ్రీ యం.వి.రామకృష్ణశర్మ, గుమ్మలూరు, ప.గో.

ప్రశ్న :- మాకు సంక్రాంతి శెలవులు 8-1-85 నుండి 17-1-85 వరకు యిచ్చివున్నారు. పరీక్షల కారణంగా 20 వరకు స్కూలుకు పోలేకపోయాను. మేనేజిమెంటు మొత్తం శెలవులతో సహా వున్నకాలమునకు శెలవు అప్లయిచేయమని తెల్పింది. ఏమి చేయాలి

జవాబు : వేసవి శలవులకు తప్ప మిగతావాటికి ప్రిఫిక్సింగ్ సఫిక్సింగ్ వర్తించదు. ప్రభుత్వ డి. పి. ఐ. ఇన్‌స్ట్రక్షన్ ఆర్. సి. నెం. 10824 తేది 7-11-69 ప్రకారం "The vacation may be combined with or taken in continuation of any kind of leave other than casual leave as per rule 12 of the A. P. Leave Rules. But the holidays which do not exeed 15 days cannot be considered as vacation as per rule 82 (2) of the F. R. Genarally the terminal holidays in the vacation department do not exeed 15 days and hence the period cannot be considered as vacation. Forther if the duration of the period of holidays does not exeed 15 days the entire period is to be treated as leave." అనువివరణ ప్రకారం మొత్తం కాలమునకు శలవుపెట్టుకోవాలి.

శ్రీమతి యస్. యస్. ఉమామహేశ్వరి, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం.

ప్రశ్న : 1973 సెప్టెంబరులో అర్ధ మిలియను పథకము క్రింద స్టయిఫండరీ పై నియమించబడ్డాను. 1976 నుండి అప్‌గ్రేడు చేయబడ్డాను. స్టయిఫండరీ సర్వీసు సీనియారిటీ. పెన్షన్ వగైరాలకు కలుస్తుందా ?

జవాబు : జి. ఓ. యం. యస్. నెం. 620 తేది 7-7-73 ప్రకారం రు. 125/-ల స్టయిఫండ్ పై 4000 ఉపాధ్యాయుల పోస్టులు సృష్టించబడి పంచాయితి సమితి పాఠశాలలలో 12 నెలల కాలమునకు నియమింపబడి 1-1-76 నుండి అప్‌గ్రేడు చేయబడ్డారు స్టయిఫండ్ వేతనము తీసుకున్న కాలము పెన్షనుకుగాని, సీనియారిటీకిగాని కలవదు. టైంస్కేలు తీసుకున్నప్పటినుండియే పరిగణించబడుచుండి. డి. పి. ఐ. ప్రొసీడింగ్సు ఆర్. సి. నెం. 35-బి2-3(ఎం) 78 తేది 1-11-74 నందలి 15వ ప్రశ్నకు జవాబుగా "Since the Stipendiary candidates are not eligible for any kind of leave the break period has to be treated as loss of stipend. It is clarified that any such break will not effect then as the service rendered on stipendiary basis does not count for pensions etc. అని చెప్పినది పరిశీలించండి.

శ్రీ ఎస్. నారాయణరావు, కైకారం, ప. గో.

ప్రశ్న : పెన్షన్‌లో మూడవవంతు అమ్ముకున్నచో అమ్మిన దానికికూడా డి. ఎ. వస్తుందా? అలాగే అమ్మిన పెన్షన్ తిరిగి వస్తుందా ?

జవాబు : 3వ వంతు పెన్షన్ అమ్ముకున్ననూ అమ్మిన దానిపైకూడా డి. ఎ. కట్టియిస్తారు. అమ్ముకున్న పెన్షను తిరిగి వస్తుంది. జి. ఓ. (పి) నెం. 169 తేది 26-5-80 ప్రకారం నాల్గు గ్రూపులుగా కమ్యూటేషన్ పెన్షన్ ఎప్పుడు తిరిగివస్తుందో వివరించారు. ఎనెగ్జర్ I లో 57సం॥రంవయసులో అమ్ముకున్న 71లోను, 65సం॥రంవయసులో అమ్ముకున్న 75సం॥రం వయసువచ్చినప్పటికి తిరిగి పూర్తి పెన్షన్ వస్తుంది. వివరాలకు అధ్యాపకదర్శిని 4 చూడండి.

శ్రీ కె. అప్పలస్వామి, తుమ్మలపల్లి, తూ. గో.

ప్రశ్న : ఇంతవరకు స్టే ఉత్తర్వు కారణంగా కంటిన్యూ అయ్యాను. ఇప్పుడు కోర్టు తీర్పు అంటూ తొలగిస్తున్నారు. విద్యా సంవత్సరం చివరివరకు కంటిన్యూఅయ్యే అవకాశం లేదా? ఇక్కడ కొందరు తిరిగి కోర్టుకు వెళ్ళి స్టే తెస్తామంటున్నారు. అవకాశం వుందా? లోగడ కొందరు సుప్రీంకోర్టులో గట్టి ప్లీడరును పెట్టాలని అదనంగా వసూలు చేశారు వారుకూడా రిటైరు చేయబడ్డారు. ఏమి చేయాలి?

జవాబు: సుప్రీంకోర్టు రాజ్యాంగం 309నిబంధన ప్రకారం సర్వీసు విషయాలలో రాష్ట్రాలకే అధికారముందని, వారికి రిటయిరుమెంటు వయసు తగ్గించు అధికారం వుందని తీర్పు చెప్పింది. దానినే హైకోర్టు ఖాయపరచింది. అందుచే ఇప్పటివరకు స్టేలో కంటిన్యూ అయ్యేవారు రిటైరుకావాలి. సుప్రీంకోర్టు, హైకోర్టుతీర్పు తర్వాతకూడా తిరిగికోర్టులు అనే వారిని ఏమనాలో తెలియదు. సుప్రీంకోర్టులో గట్టి ప్లీడరును పెడతామని డబ్బు గుంజినవారు, హైకోర్టే తిరిగి తీర్పుచెప్పాలని కూడా తెలియని అంధకారంలో వున్నారు. జీవిత చరమదశలో వున్న బాధితోపాధ్యాయుల నుండి రకరకాల పేర్లతో డబ్బుగుంజే రాబందులను ఏమనాలో మీరే చెప్పండి.

మీరు చదివారా?

'ఇదే మార్గం'

—రచన : డా॥ ఎ. పి. విఠల్

—పరిచయం : 'వాగటి'

వాగులు ... వంకలు ... సెలయేళ్ళు మహాప్రవాహంగా మారినట్లు, సంఘటిత శక్తితో కూడిన ఏ చిన్న పోరాటమైనా ప్రజల్లో చైతన్యదీప్తి కలిగించి మహోద్యమానికి దారితీస్తుందని నిరూపించే ఆధునిక నవల 'ఇదే మార్గం'. ఏ మనిషయినా జీవితంతో రాజీపడే కంటే... కష్టాలకు, కన్నీళ్ళకు లొంగిపోయి భంగపడేకంటె... ఏటికి ఎదురీడి చైతన్యస్ఫూర్తితో పురోగమించటం సరయిన దారి అని ప్రబోధిస్తూ ఈ నవలా రచయిత డా॥ ఎ. పి. విఠల్ సాహిత్యానికి ఉండాల్సిన సామాజిక ప్రయోజనాన్ని వివిధ పాత్రలద్వారా నిరూపించారు.

విద్యార్థులు హోటల్ రేట్ల సమస్యపై ఎలా సంఘటిత మయ్యారో... ఐక్య కార్యాచరణ సాగించారో... పోరాట మార్గంలో తుప్పు ధూళి ఎలా వదులుతుందో... న్యాయమైన పోరాటాలకు ప్రజాసహకారం ఎలా లభిస్తుందో ఈ నవల్లో చక్కగా చిత్రించారు. అది చిన్న పోరాటమైనా, దానిలోకూడా ఎన్ని ఆటుపోట్లుఉంటాయో, వ్యూహం... ఎత్తుగడలు ఎలా ఉంటాయో... స్వార్థపరవర్గాలు తమ కుంటికాళ్ళు ఎలా అడ్డంపెడతారో ... చైతన్యంతో వాటినన్నిటినీ ఎలా అధిగమింపవచ్చో - మొత్తం దృశ్యాన్ని కళ్ళముందు పెట్టారు రచయిత.

ఈ నవల్లో ముఖ్యపాత్ర రమణయ్య మాష్టారు. ఆయన పాతను కాదనలేడు. అదే బాటన పోవాలనుకుంటాడు. కొత్తను స్వీకరించలేడు. కాని అది లేకుండా నిలవలేడు. ఆలోచన పాతది. ఆచరణ కొత్తది. మంధర మథనంలాంటి ఆ ఘర్షణలో హాలాహలాన్ని గొంతు లోనే నిల్పుకొని అమృతాన్ని అందించే నిజాయితీపరుడైన నిష్కల్మష హృదయుడాయాన. ఎదిగిన బిడ్డల చదువులూ... పెళ్ళిళ్ళూ జీవన సమస్యలతో సతమతమౌతూ ... వాళ్ళకు తన రెక్కలక్రిందే రక్షణనీయాలని తాపత్రయపడుతుంటాడు. పరిస్థితి వెనక్కి లాగుతుంటుంది ... అనుభవాలు ముందుకు నడిపిస్తాయి. తనకంటె ముందు నడిచే కొడుకు బాటే తన బాటగా మార్చుకొని... అనుకోకుండానే ఉద్యమాల్లో పాల్గొని ... అంటరాని వాళ్ళనుకొనే కష్టజీవుల మధ్యే... ఆ మురికిలోనే రాత్రంతా గడిపి... వాళ్ళ చేతి నీళ్లు తాగి... ఆ జండాయే చేతబట్టి... కూతురు సుశీల వర్ణాంతర వివాహాని కంగీకరించి... స్వయంప్రతిభతో ముందుకుపోయే ఆమెను ఆశీర్వదించి... అనుభవాల అగ్నిలో తుప్పురాలి... నిగ్గుదేలి... కన్నబిడ్డ ప్రసాద్‌ను స్వయంగా సమాజ సేవకు అంకితంచేసి మహోన్నతమూర్తిగా మార్పుచెందుతాడు రిటైరైన ఆ బడిపంతులు.

ఆయన మాటలూ... ఆలోచనల్యూ ఎలాసాగుతాయోచూడండి.

పట్టణంలో లాఠీఛార్జీలూ ... నిర్బంధాలూ సాగుతున్నాయి. కొడుకు ప్రసాద్ వాటికి గురవుతాడేమోనని కన్నతండ్రిగా భయ పడ్డాడు...అప్పుడాయన ఆలోచన ఇలాసాగుతుంది.

"తనభయంతో వాడిసాహసానికి ... సంస్కారానికి అడ్డం గొట్టటం పొరపాటు. వాడిజీవితాన్ని వాడుతీర్చిదిద్దుకోగల సంస్కారం యిచ్చి, యేదన్నా కానిపని చేస్తున్నప్పుడు మందలించాలిగాని... ప్రతిదానికి అడ్డుచెప్పటం మంచిదికాదు. పదహారు సంవత్సరాల పుత్రుడు మిత్రుడు!" అని అనుకొంటాడు.

కూతురు సుశీల మరోకులానికి చెందిన డా. ప్రభాకర్ అంటే ఇష్టపడుతున్నదని తెలుస్తుంది. కాసేపు అభిజాత్యం ఎదిరిస్తుంది. నిలదొక్కుకొని చివరికి పరిణతి చెందుతాడు.

'నిత్యాగ్నిహోత్రాలు లేకపోయినా పావనమైనవంశంతనది... తానీపని చేయగలడా...చేయవచ్చా ... తానీపనిచేస్తే పితృదేవతల మాటేమిటి? చచ్చిపోయిన పితృదేవతలు ముఖ్యమా? లేక నూరేళ్ళ బతుకు... పండంటి జీవితంముందే ఉన్న తన బిడ్డముఖ్యమా? కూడూ...గుడ్డా ఇవ్వలేక ఇంగువకట్టిన గుడ్డలాగా మిగిలిన వంశ గౌరవం ప్రధానమా... ఏ ఒడుదుడుకులు లేకుండా సాఫీగా సంతోషంగా సాగవలసిన బిడ్డలసంసారం ముఖ్యమా? - అలా ఘర్షణపడి పురోగమనశీలి అవుతాడు చివరికి.

ప్రజా ఉద్యమంలో... ఊరేగింపులో అనుకోకుండా పాల్గొని ఇలా అనుకొంటాడు.

'ప్రజలే తమజాతకాన్ని మార్చుకోవాలి... మార్చుకొంటారు కూడా! ఒక పసిపాప జననం ఎన్నినొప్పులతో...ఎంత నెత్తురోద టంతో...ఎంతబాధతో వుంటుంది ...! అలాంటప్పుడు ఒక నూతన సమాజనిర్మాణం ఏ బాదరబందీ లేకుండా సాధ్యమా? అసలు పసిపాప జననంలో రక్తస్రావం కోరుకుంటారా ఎవరైనా? ఎంత తక్కువ జరిగితే అంతమంచిదనుకొంటాము గదా! అలాగే సామాన్య ప్రజలు శాంతినే వాంఛిస్తారు....కాని వారికి లోపించేది అదే!' అంటూ జరుగు తున్న నిజాన్ని తేటపరుస్తాడు.

'ముప్పైమంది పిల్లలకు పాఠాలు చెప్పాలంటే... అదే వృత్తిగా స్వీకరించే పంతుళ్ళుకావాలి. మరి కోట్లాది ప్రజల్ని చైతన్య వంతుల్ని, సుసంఘటితుల్ని చేసి, తమ జీవితాలను తామే సరిదిద్దుకోగల కార్యశూరులుగా మార్చేందుకు...అదే వృత్తిగా స్వీకరించిన వాళ్ళెంత మంది కావాలి. తన కొడుకు ప్రసాద్ వాళ్ళల్లో ఒకడుకావాలి' అని నిర్ణయించుకొంటాడు. సమాజసేవకు తనబిడ్డను అంకితం యిచ్చి ధన్యజీవిఅవుతాడు.

— ఇలా రమణయ్య మాష్టార్ని ఉదాత్తపాత్రగా చిత్రించారు రచయిత.

ఇందులో కల్పించే ప్రతిపాత్రా... విశ్వం... ప్రసాద్... సుశీలా... ప్రభాకర్...రమణయ్యగారి భార్య శాంతమ్మ...విద్యార్థి నాయకులు రంగారావూ... శ్యామల... వాళ్ళదండల పెళ్ళి... ఊరే గింపులూ ... పోరాటాలూ ... పోలీసులూ—అందరూ కళ్ళముందు

సోవియట్ రష్యాలో ఉపాధ్యాయుల శిక్షణ

సంకలనం : టి. వెంకటన్న యం. ఏ., హనుమకొండ

ఏ విద్యా వ్యవస్థలోనైనా కీలకపాత్ర వహించేది ఉపాధ్యాయుడే. ఉపాధ్యాయుని సామర్థ్యం అతని వృత్తి శిక్షణమీద ఆధారపడి వుంటుంది. సోవియట్ దేశంలో ఉపాధ్యాయుల శిక్షణ అత్యంత జాగ్రత్తగా, అత్యంత సమగ్రంగా నిర్వహింపబడుతుంది. నిరంతరాయంగా పెరుగుతున్న విద్యాప్రమాణాల అవసరాలను తీర్చడానికి అనుగుణంగా వారికి ఉత్తమ శిక్షణ యివ్వబడుతుంది. సామర్థ్యం, నైపుణ్యం రెంటినీ పెంపొందించడం శిక్షణ, పునః శిక్షణావిధులని సోవియట్ విద్యావేత్తలు పరిగణిస్తారు. అక్కడ శిక్షణానిర్వహణలో రెండు విశిష్ట లక్షణాలున్నాయి. మొదటి అంశంగా వృత్తిలో ఉన్న వారికి శిక్షణాపాఠశాలలు, వృత్తిలో చేరకమునుపు శిక్షణ యిచ్చే పాఠశాలలు వేర్వేరుగా వున్నాయి. రెండవ అంశంగా విద్యారంగ వ్యవహార నిర్వహకులకు శిక్షణ యివ్వటం ఇందుకోసం ప్రత్యేక శిక్షణా సంస్థలున్నాయి. మార్పులు ప్రవేశపెట్టినప్పుడల్లా వాటిని సమర్థవంతంగా అమలు జరుపడానికి ఈ పద్ధతి ఉత్తమమైనది. సోవియట్ తరంలో ఉపాధ్యాయులు ప్రధానంగా మూడు తరహాల సంస్థలలో దేయారౌతారు.

1. శిశువిద్యాలయాలకు, ప్రాథమికపాఠశాలలకు అవసరమైన ఉపాధ్యాయులకు శిక్షణయిచ్చే ఉపాధ్యాయ పాఠశాలలు.

2. ఐదు నుండి 10 తరగతులకు అవసరమైన ఉపాధ్యాయులను తయారు చేసే ఉపాధ్యాయ శిక్షణాసంస్థలు.

3. విశ్వవిద్యాలయాలు.

ప్రత్యేక పాఠ్యాంశాలను బోధించే సంగీత ఉపాధ్యాయులు సంగీత పాఠశాలల నుండి, వ్యాయామ విద్యాబోధకులు క్రీడాసంస్థల నుండి లభిస్తారు. ఉపాధ్యాయుల అర్హతలను రెండు ప్రమాణాల ఆధారంగా అనుసరిస్తారు.

1. శిక్షణ పొందిన ఉపాధ్యాయులకూ, పొందని ఉపాధ్యాయులకూ మధ్యనిష్పత్తి 2. పూర్తి అర్హతకలిగిన ఉపాధ్యాయులకు, శిక్షణ పొందినప్పటికీ అవసరమైన అర్హతా, ప్రమాణంలేని ఉపాధ్యాయులకు మధ్య నిష్పత్తి, సంపూర్ణమైన అర్హతలు లేని ఉపాధ్యాయులు పునః శిక్షణపొందడానికి లేదా నిర్ణీత ఉన్నత అర్హతలను సంపాదించుకోవడానికి సమస్త సదుపాయాలూ కల్పించబడ్డాయి.

అష్టవర్ష పాఠశాలా విద్యను పూర్తిచేసిన విద్యార్థులను సెకండరీ ఉపాధ్యాయ పాఠశాలలు చేర్చుకుంటాయి. శిక్షణాకాలం కాల పరిమితి 4 సంవత్సరాలు, దశవర్ష పాఠశాల విద్యను పూర్తిచేసినవారు రెండు సంవత్సరాలు శిక్షణ పొందవలసివుంటుంది. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు సెకండరీ ఉపాధ్యాయ పాఠశాలలు శిక్షణనిస్తాయి. వీరు సెకండరీ విద్యతోపాటు ప్రత్యేక ఉపాధ్యాయ శిక్షణను పొందుతారు. శిక్షణా కాలంలో వీరికి స్టయిఫండ్, ట్యూషన్ తదితర సౌకర్యాలు కలిగిస్తారు. ఉపాధ్యాయ బోధనా సంస్థలు విశ్వవిద్యాలయ స్థాయి విద్యా సంస్థలు. ఈ సంస్థలు ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు బోధించడానికి ఉపాధ్యాయులను తయారుచేస్తాయి. వీటిలో చేరడానికి అర్హత సెకండరీ విద్య. ప్రవేశ పరీక్ష ద్వారా క్రమబద్ధం చేయబడింది. ఒక సబ్జెక్టులో స్పెషలైజేషన్ కాలపరిమితి 4 సంవత్సరాలు, రెండు సబ్జెక్టులలో ఐదు సంవత్సరాలు.

పాఠ్య ప్రణాళికలోని సబ్జెక్టులు మూడు గ్రూపులు. 1. సోవియట్ కమ్యూనిస్టు పార్టీ చరిత్ర, రాజకీయ అర్థశాస్త్రం, గతితార్కిక చరిత్ర, భౌతికవాదం, వ్యాయామ శిక్షణ, ఒక విదేశీ భాష.

2. బోధనా శాస్త్రానికి చెందిన సబ్జెక్టులు-మనస్తత్వ శాస్త్రము, పాఠ్య బోధనా విధానం, పాఠశాల పారిశుధ్యం, బోధనాశాస్త్ర చరిత్ర.

3. మూడవ గ్రూపులో విద్యార్థి తప్పక అధ్యయనం చేసే సబ్జక్టులు.

బోధనలో ఆచరణాత్మక కృషికి ఈ కోర్సు వెన్నెముక. ఈసంస్థలు సెమిస్టర్ పద్ధతిని అనుసరిస్తాయి. ఇది ఇన్‌స్టిట్యూషన్‌లో జరిగే పరీక్ష. ఇది మౌఖికం, లిఖితపూర్వకంగా వుంది చివరి సంవత్సరం ఆఖరున ప్రభుత్వ పరీక్షలుంటాయి.

ఉపాధ్యాయ శిక్షణా సంస్థలు పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులను సైతం నిర్వహిస్తాయి. విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు ప్రభుత్వ ఉపకార వేతనాలుంటాయి.

సోవియట్ ఉపాధ్యాయుడు సమాజంలో గౌరవ ప్రతిష్ఠలుగల సభ్యుడు. విద్యాధికారులు సాయం కళాశాలలో, ఇతరత్రా, ఉపాధ్యాయులు తమ అర్హతలను పెంచుకొనేలా ప్రోత్సహించి వారికి అదనపు శలవులు మంజూరుచేసి ప్రయాణ ఖర్చులను భరిస్తుంది. ఉపాధ్యాయులకు వారి అర్హతలను బట్టి వేతనాలు చెల్లించడం ద్వారా ప్రభుత్వంవారి అర్హతలను మెరుగుపరుచుకోడానికి ప్రోత్సహిస్తుంది.

ప్రతి ఉపాధ్యాయుడు ఐదేండ్లకోసారి వృత్తిలో చేరిన తర్వాత యిచ్చే శిక్షణ పొందితీరాలి. ఈ శిక్షణ పొందితేనే ఉపాధ్యాయునికి ఇంక్రిమెంట్ లభిస్తుంది.

డిప్లొమా సర్టిఫికెట్ ఎంత పాతదయితే దాని విలువ అంత తక్కువని సోవియట్ విద్యావేత్తల అభిప్రాయం. ఇది సహేతుకమైనది. (శ్రీ ఎన్.డి. సుందరవడివేలుగారిచే రచింపబడిన 'సోవియట్ యూనియన్‌లో విద్య' అనే గ్రంథం ఆధారంగా)

ప్రతిరోజూ కన్పించే...వ్యక్తులూ—సన్నివేశాలూ!

రంగారావు ... శ్యామల సంభాషణ రచయిత ఉక్తివైచిత్రి వ్యంగ్య హాస్యం పతితల్ని...ముఖ్యంగా యువతీ యువకుల్ని గిలిగింతలు పెడతాయి.

అందుకే శీర్షికపైన వక్కాణించినట్టు 'శవాలూ - కట్టెలూ ప్రవాహం వాలునపడి కొట్టుకుపోతాయి. ప్రాణం ఉన్నమనకులం గనుక అవసరమైతే ఏటికి ఎదురీదుతాం!' అన్నదాన్ని యీ నవల సార్థకం చేసింది.

చివరి కొక్కమాట చెప్పకతప్పదు. ఇంతమంచి నవలలో... పళ్ళమధ్య రాళ్ళు తగిలినట్టు...ముద్రారాక్షసాలు అనేకం వున్నాయి. పేరాలకూర్పు అలికినట్టుంది. అచ్చుల్లో ఆధునికత కొరవడింది, దీని వెల రు. 5/-లు, లభించుచోటు 'ప్రజాశక్తి బుక్‌హౌస్, కారల్ మార్క్స్ రోడ్, విజయవాడ-2.'

విద్యా విధానంలో మార్పులు - ఒక పరిశీలన

శ్రీ సి. వి. కృష్ణారావు, కావలి, నెల్లూరు జిల్లా

కొత్త ప్రధానమంత్రి తన ప్రభుత్వ పనితీరును సూక్ష్మంగా దేశప్రజలకు తెలియజేస్తూ, జనవరి 5న రేడియోలో, దూరదర్శినిలో ప్రసంగిన ఉపన్యాసంలో విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని రాదలచినట్లు పేర్కొనడం జరిగింది. ప్రధానమంత్రి ప్రకటించిన విద్యావిధానంలో ముఖ్యమైనవి (1) ఉద్యోగాలకు డిగ్రీలతో సంబంధం లేకుండా చేయడం. (2) జాతీయస్థాయిలో సార్వత్రిక విశ్వవిద్యాలయము (ఓపెన్ యూనివర్సిటీ)ని స్థాపించడం ద్వారా అందరికి ఉన్నత విద్యావకాశాలను కల్పించడం (3) దేశంలోని అన్ని జిల్లాలకు కేంద్రీయ విద్యాసంస్థలను విస్తరింపజేయడం, (4)వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో వృత్తి విద్యను జోడించడం.

ఎన్నికలలో తనకు వచ్చిన అసాధారణమైన విజయాన్ని పురస్కరించుకొని ఏవో కొత్త మార్పులు తీసుకొని రావాలనుకోవడం ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ అభీష్టం కావచ్చు. అయితే విద్యారంగాన్ని



బాగా పరిశీలిస్తున్న వారికి ఈ మార్పులు క్రొత్తగా కన్పించవు. ఎందుకంటే యివె మార్పులు తీసుకొని రావాలని గత ప్రభుత్వాలు ఆశించాయి. కాని వాటిని అమలు జరుపడంలోనే అవి విఫలమైనాయి.

వివిధ కమిటీల రిపోర్టులు–రివ్యూలు

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అప్పుడప్పుడు విద్యావ్యవస్థను పునఃపరిశీలన చేయడం జరుగుతూనే ఉంది. 1948-49లో శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన ఏర్పడిన కమిషన్ దేశంలోని ఉన్నత విద్యను పునఃపరిశీలించింది. 1952-53లో డా॥ ఎ. యల్. మొదలియార్ నాయకత్వాన ఏర్పడిన సంఘం దేశంలో సెకండరీ విద్యను పునర్విమర్శన చేసింది. ఆ తర్వాత ఒక దశాబ్దానికి విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొనిరాదలచి 1964లో కొఠారి కమిషన్‌ను కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీని ఫలితంగా 1968లో మొట్టమొదటిసారిగా విద్యావ్యవస్థ జాతీయస్థాయిలో తన కంటూ ఒక విధానం ఏర్పరచుకుంది. విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పుల ద్వారా ఆర్థిక-సాంఘిక రంగాలలో అభివృద్ధిని తీసుకొనిరావడం జాతీయ సమైక్యత (Socialistic Pattern of Society) సామ్యవాదతరహా సమాజ ఆశయాలను కార్యరూపం ధరించే విధంగా విద్యారంగాన్ని తీసుకొనిరావాలని అప్పట్లో అది అభిప్రాయపడింది.

నిర్మూలింపలేని నిరక్షరాస్యత

ప్రపంచ దేశాల్లో శాస్త్రీయమైన మానవశక్తి (Scientific man power) కలిగిన దేశంగా మన దేశం మూడవ స్థానంలో వుంది. అయితే నిరక్షరాస్యులను ఎక్కువ మందిని ప్రోగు చేసింది కూడా యిదే. ఇటీవలి కాలంలో పాఠశాలలను మామూలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించటం జరిగింది. ఇటీవలి ఒక సర్వే ప్రకారం (Paper presented by Miss Kusum Prami) 1947 సం॥లో 1,65,000 విద్యా సంస్థలు ఉంటే 1982 సం॥నకు యివి 7,40,000కు పెరిగాయి. ఇక విద్యా సంస్థలలో ప్రవేశించేవారి సంఖ్య చూస్తే అన్ని స్థాయిలలో కలుపుకొని 147 లక్షలనుండి 1,200 లక్షలకు పెరిగింది. ఒక్క ప్రాథమిక స్థాయిలోనే ఈ పెరుగుదల 105 లక్షలనుండి 736 లక్షల వరకు ఉంది. 1947లో ప్రతి ముగ్గురిలో ఒకరు విద్యాలయాలలో ప్రవేశిస్తూండగా 1982లో ప్రతి ఐదుగురిలో నలుగురు పాఠశాలలకు వెళ్ళేవారిలో వున్నారు.

కాని అందరికి విద్యావకాశాలు (Universalisation o education) కలిగించాలనే లక్ష్యం మాత్రం కనుచూపుమేరలో కనబడుటలేదు. 15 శాతం బాలబాలికలు పాఠశాలలకు పోవడంలేదు. ప్రతి 100 మందిలో 40 మంది 5వ తరగతి వరకు పోగా, 8వ తరగతి లోనికి వచ్చేటప్పటికి వీరిలో 20 మంది మాత్రమే మిగులుతున్నారు. పాఠశాలలకు పోనివారు, మధ్యలో మానుకొనిన వారిలో ఎక్కువ మంది బలహీన వర్గాలకు చెందినవారే. కోర్సులు (లేక తరగతులు) పూర్తి చేసిన వారిలో కూడా వారి స్థాయికి తగ్గ విజ్ఞానాన్ని, సామర్థ్యాన్ని కలిగి ఉండలేకపోతున్నారు.

'లౌకిక' రాజ్యం!

— కుమారి యం. ప్రగతి, జూనియర్ ఇంటర్,
సింగరాయకొండ, ప్రకాశం.

ఉద్యోగం కోసం వెళ్తే
'నీదే మతమ'ని అడిగారు నన్ను
'మానవత్వ'మని జవాబిచ్చాను నేను
'ఏం కులమ'ని ప్రశ్నించారు మళ్ళీ
'పేదోళ్ళ కులమ'న్నాను తుళ్ళి.
— ఇవేం జవాబులని విసుక్కొన్నారు
'తలతిక్క' జవాబులని కసురుకొన్నారు.
మనది మత, కుల ప్రసక్తిలేని లౌకిక రాజ్యంగదా!
మరి ఏమిటి వారి ప్రశ్నల అంతరార్థం?
ఎవరిది తలబిరుసు? ఎవరిది తలతిక్క?
వారిని 'తృప్తి' పరిచేదెలా?
నా అసంతృప్తి తొలగేదెలా?
విద్యార్థినిగా ఇప్పటికి తొలగని ప్రశ్నలు
ఎలా ... ! ఎలా ... ! ఎలా ... !

గ్రామీణ ప్రాంతాల కనుగుణంగా పాఠ్య ప్రణాళికలో మార్పు తేవాలి

విద్యాభ్యాసావకాశాలు

విద్యాభ్యాసావకాశాలను పరిశీలిస్తే 78 శాతం గ్రామీణ ప్రజలు తమ గ్రామాలలోనే ప్రాథమిక పాఠశాలలు కల్గివుండగా, 93 శాతం విద్యార్థులకు పాఠశాలలు తమ యింటినుండి ఒక కిలోమీటరు దూరం లోనే వున్నాయి. ప్రాథమికోన్నత స్థాయిలో 33 శాతం గ్రామీణ ప్రజలు తమ గ్రామంలోనే పాఠశాలలు కల్గివుండగా, 78 శాతం ప్రజలు వారి ప్రదేశముల నుండి 5 కి॥మీ॥ లోపు పాఠశాలలు కల్గి వున్నారు. ఈ విధంగా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత విద్యాభ్యాసం చేయడానికి పరిస్థితులు అనుకూలంగావున్నా మనం నిర్ణయించుకున్న లక్ష్యాలను చేరుకోలేకపోతున్నాము. అంటే కారణం ఏమిటి ? ఎందు వలన ఈ విధంగా జరుగుతుంది? దీనికి సమాధానం విద్యావేత్తలైన, నిపుణులైనవారు (L K. Jha, chairman of the Economic Administration Reforms Commission) ఈ విధంగా చెప్పు తున్నారు. అందుబాటులో వున్న విద్యావకాశాలకు గరిష్ఠ స్థాయిలో వినియోగించుకోకుండా పాఠశాలలను స్థాపించుకుంటూ పోతూవుంటే మనం లక్ష్యం సాధించలేమని వీరు అభిప్రాయపడుతున్నారు. ఉపాధ్యాయులు లేని పాఠశాలలు కొన్ని, విద్యార్థులు లేని పాఠశాలలు మరికొన్ని గ్రామీణ ప్రాంతాలలో వుంటే, పట్టణ ప్రాంతములోని పాఠశాలలు నిర్ణయించిన వారికంటె ప్రతి తరగతిలో విద్యార్థులు ఎక్కువగా వుండటం జరుగుతున్నది.దీనిని నివారించాలంటే గ్రామీణ ప్రాంతములోని పాఠశాలల అవసరాలను ప్రజలు గుర్తించేటట్లు చేయడం ముఖ్యం. గ్రామీణ ప్రాంతములోని పేదప్రజలు తమ పిల్లలను పాఠశాలలకు పంపించడానికి ఇష్టపడటంలేదు చదువు అంటే అదోరకమైన విలాసవస్తువుగా (Luxury)భావించడం పాఠశాలలు పనిచేసే కాలంలోనే (అంటే సెప్టెంబరు నుండి ఫిబ్రవరి వరకు) వ్యవసాయ పనుల ఎద్దడి ఉండటంవలన గ్రామీణులు ముఖ్యంగా పేదవారు తమ పిల్లలను పాఠశాలలకు పంపించడానికి యిష్టపడుట లేదు. విద్యాసంస్థలు పనిచేసే రోజులు, శలవులు అన్నీ కూడా పట్టణ ప్రాంత ప్రజలకే అనుకూలంగా వున్నవేకాని గ్రామీణ ప్రాంతాల వారికి ఏమాత్రం సానుకూలంగా లేవని విద్యావేత్తలైన నిపుణులు భావిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వున్న ఆర్థిక కార్యకలాపాలకు అనుకూలంగా పాఠ్యప్రణాళికలో మార్పులు తీసుకొని రావాలని వీరు కోరుతున్నారు. వృత్తి సంబంధీకరణ యొక్క ప్రాముఖ్యతను ప్రభుత్వం గుర్తించడం, పాఠశాలలయొక్క అవసరాన్ని గ్రామీణులు గుర్తించేటట్లు చేయడం అవసరమని వీరి భావన.

ఇక పట్టణ ప్రాంతాలకువస్తే పరిస్థితి మరొక రకంగా వుంది. ఇక్కడ సప్లయి కంటే డిమాండ్ ఎక్కువగా వుంది. ఫలితం తల్లి దండ్రులు తమ పిల్లలను బడిలో చేర్పించడం చాలా కష్టమవుతున్నది. దీనిని సాకుగా తీసుకొని ప్రైవేటు విద్యాసంస్థలు పుట్టగొడుగులగా పుట్టుకు వస్తున్నాయి. వీటిలో చాలవరకు విద్యాబోధన చవకబారు వ్యాపారంగా జరుగుతూవుంటుంది. పట్టణ ప్రాంతాలలో నెలకొనియున్న ఈ రకమైన రద్దీని తట్టుకొని నిలబడాలంటే సప్లయికి తగినట్లుగా ఎక్కువ పాఠశాలలు నెలకొల్పి చౌకబారు వ్యాపార సరళిలో జరిగే విద్యాబోధనా స్థానంలో ప్రమాణాలు (Standards) ఎక్కువగా వుండే సంస్థలను నెలకొల్పాలని ఎల్.కె. ఝా వంటివారు భావించారు.

వృత్తి విద్యలు - ప్రస్తుత స్థితి

విద్యా విధానంలో మార్పులు తీసుకొనిరావల్సిన మరొక ముఖ్యమైనది వృత్తివిద్య. ఈ వృత్తివిద్యలు ప్రజలను ఎక్కువగా ఆకర్షించలేక పోతున్నవి. కారణం ఈ వృత్తివిద్యలు అకడమిక్ కోర్సులు (బి. ఎ; బి. కాం; బి. యస్సీ. మొదలగునవి)తో పోలిస్తే చాల తక్కువ అనే దురభిప్రాయం ప్రజలలో బాగా పాతుకు పోయింది. అంతేకాకుండా వృత్తి విద్యలకు సంబంధించిన ఉద్యోగావ కాశాలను ముందుగా ఊహించలేకపోతున్నాము. ఈ కార్యక్రమంలోని లోపమంతా సెకండరీ స్థాయిలోనే ఉంది. ఈ సెకండరీ పాఠశాలలు అన్నికూడా ఆ తరువాత వృత్తివిద్యను అభ్యసించడానికి అనుకూ లంగా ఉండుటలేదు. కనుక సెకండరీ విద్యా స్థాయిలోనే ఆయా ప్రాంతాల అవసరాలనుబట్టి వృత్తి విద్యలకు అనుకూలంగా ఈ పాఠ శాలలు పని చేసేటట్లు వుండాలి. ఎక్కువ పాఠశాలలు తమంత తాము వృత్తివిద్యలను ప్రవేశపెట్టేస్థితిలో లేవు. క్రిందిస్థాయి విద్యలోనే విద్యను పనిపూర్వకంగా (Work oriented) మార్చి దానికి ప్రజా కర్షణ కలిగించాలని యన్.సి.యి.ఆర్.టి. జాయింట్ డైరక్టర్ శ్రీ ఎ. కె. జలాలుద్దీన్ అభిప్రాయపడుతున్నారు.

రాసితప్పు వాపి పెంపొందని ఉన్నతవిద్య

ఇక ఉన్నత విద్య (దీనినే కళాశాల విద్య అని కూడా అన వచ్చు)లోకి వస్తే ఇక్కడ పరిస్థితి ఏ మాత్రం ఆశాజనకంగాలేదు. కళాశాలలో ప్రవేశించేవారిసంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నదేగాని అక్కడవున్న వసతులకు వీరి సంఖ్యకు పొత్తిగా పొత్తుకుదరడంలేదు. ఫలితంగా కళాశాల విద్యలో ప్రమాణాలు, నాణ్యత తగ్గిపోతున్నవి. ప్రొఫెసర్ యం.వి. మాథ్యూర్ (ప్రెసిడెంట్, ఇండియన్ అడ్మిని స్ట్రేషన్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్) అంచనాల ప్రకారం 85 లక్షల విద్యార్థులు +2 తరువాత వున్నారు. ఇండియా తరువాత అమెరికా, రష్యా దేశాల్లోనే ఇంత విస్తృతంగా ఉన్నతవిద్యను అభ్యసించే వాళ్ళున్నారు. ఈ రెండు దేశాల్లో కూడా

సాగిస్తా .... సమరం !

— శ్రీ 'భగ్వాన్' ద్వారకాతిరుమల, ప.గో. జిల్లా

రక్తంలో...స్వార్థపు కణాలు
మనసులో...దుర్గంధ దుర్గుణాలు
చూపులో...అసూయా బాణాలు
శరీరమంతా...విషపు ప్రవాహాలు

— ఇదీ దోపిడి సంఘం తీరు
ఏనాటికైనా తప్పకమారు ॥
ఆ ఆశతోనే సాగిస్తున్నా పోరు ॥

బోధనా దుకాణాలుగా మారిన కళాశాలలు

ఎక్కువమంది విద్యార్థులు సాయంకాలపు కళాశాలలోనే తమ విద్యాభ్యాసమును కొనసాగిస్తూవున్నారు. కాని ఇండియాలో కేవలం 5శాతం మాత్రమే సాయంకాలపు కళాశాలలకు వెళ్తున్నారు. పూర్తికాలం విద్యాసంస్థలలో గడిపే విద్యార్థులను ఎక్కువమందిని కలిగియున్న దేశం ప్రపంచంలో మనదే అని చెప్పుకోవచ్చు. ఇంత హెచ్చుస్థాయిలో విద్యాకార్యకలాపాలు జరగాలంటే ఎన్ని నిధులుకావాలి? నిధుల విషయంలోకివస్తే ప్రపంచదేశాల్లో మనదేశం చాల వెనుకబడిఉన్నది. దేశంలో 125 విశ్వవిద్యాలయాలు డిగ్రీలను ప్రదానం చేస్తూ ఉన్నాయి. వీటికి అనుబంధంగా 5,100 కళాశాలలు పనిచేస్తూ వున్నాయి. రాబోయే 5 సంవత్సరాలలో ఇంకా 1000 కళాశాలలైనా రావచ్చు. ఇది చాల విపరీతమైన, ఊహించరాని పరిస్థితి. పెరిగే కళాశాలలతోపాటు ఆరవప్రణాళికా కాలంలో మరికొన్ని విశ్వవిద్యాలయాలు పుట్టనచ్చు. ఇంతకుముందు వచ్చిన ఏ ప్రణాళికా కాలంలో కూడా ఈ విధంగా జరగలేదు. ప్రొ॥మాధ్యూర్ దీనిని నిష్ప్రయోజనమైన పద్ధతి (Wasteful System)గా పేర్కొన్నాడు. ఈయన జరిపిన సర్వే ప్రకారం మూడు సంవత్సరాలు కాలేజీలు చదివిన విద్యార్థులలో 15 శాతం మంది విద్యార్థులు 50 శాతం మార్కులు తెచ్చుకోగా మిగిలినవారు మధ్యలో చదువులకు ఫుల్‌స్టాపు పెట్టడమో లేక తృతీయశ్రేణి మార్కులు తెచ్చుకోవడమో జరుగుతూ వుంది. అంటే 85 శాతం విద్యార్థులు 'నిరాకరించేవర్గము, (Reject Category) క్రిందకి వస్తూవున్నదంటే దీన్ని నిష్ప్రయోజన పద్ధతి (Wasteful System) అనకుండా ఏమంటారు? మాధ్యూర్ అభిప్రాయంలో కళాశాలలు చాల వరకు బోధనా దుకాణాలుగా (Teaching Shops) మారినాయి. ఈయన చేసిన సర్వేలో తేలిన నిజాలు ఏమంటే 80శాతం అండర్‌గ్రాడ్యుయేటువిద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు కోరుకోగా 6 శాతం మంది విద్యార్థులు తాము ఉపాధ్యాయులు కావాలని కోరుతున్నారు. ఇదే శాతంలో కొంతమంది స్వతంత్రంగా జీవించడానికి ఇష్టపడుతున్నారు. ఇంక మిగిలినవాళ్ళు ఏమిచేయాలో వాళ్ళకే తెలియని గందరగోళ పరిస్థితిలో ఉన్నారు. ఈ విధంగా అడ్డూ అపులేకుండా పోతూవున్న ఉన్నత విద్యను ఏ మాత్రం అదుపులో పెట్టకపోవడమేకాకుండా కళాశాలలో ఉపాధ్యాయులను నియమించే విషయంలో కూడా చాలా లోపాలు కనబడుతున్నాయి. ప్రస్తుతం దేశంలో కళాశాలల ఉపాధ్యాయుల సంఖ్య 2,11,000 మంది ఉండగా ప్రతి సంవత్సరం 6,000 మంది కొత్తగా వచ్చి వీరితో కలుస్తున్నారు. వీరి ఎంపికలో లోపాలు అనేకం వున్నాయి.

ఉద్యోగాలకు శిక్షణ

ఇదంతా ఎందుకు చెప్పుతున్నానంటే డిగ్రీలకు ఉద్యోగావకాశాలకు సంబంధంలేకుండా చేయాలని మనప్రధాని పేర్కొన్నారు. + 2 తరువాత విద్యార్థులను తీసుకొని వారిని డాక్టరుగానో, ఇంజనీరుగానో లేక సైనికాధికారిగా చేయగాలేనిది ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా యిదే పద్ధతి ఎందుకు ఆచరించడంలేదు? కారణం ఏమిటి? ఈ రకమైన వాదనకు జవాబు ఏమిటి? మన రక్షణ దళాలలో అమలులోగల పద్ధతి ప్రకారం + 2 చదివిన తరువాత అభ్యర్థుల ఎంపిక పరీక్ష ద్వారా జరిగిన తరువాత వారిని జాతీయ రక్షణ అకాడమీలోకి పంపి వారికి వివిధ విషయాలపై శిక్షణ యిస్తారు. ఈ శిక్షణ పూర్తి అయిన తరువాతనే జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో డిగ్రీ చదువులకు పంపిస్తున్నారు. ఇదే విధంగా ప్రభుత్వోద్యోగాలను ఆశించే అభ్యర్థులను + 2 తరువాత ఎన్నికచేసి వారు నిర్వహించే విధులకు సంబంధించి వివిధ విషయాలపై శిక్షణ యిస్తే బాగుంటుంది అనే ఆలోచనే కొంతమంది ప్రముఖ విద్యావేత్తలకు కల్గింది. ఉదాహరణకు ఐ. ఎ. యస్., తదితర సంబంధించిన ఉద్యోగాలకు అధికార భాషలోను, సాంఘిక శాస్త్రాలైన ఆర్థిక శాస్త్రము, సామాజిక శాస్త్రము, రాజనీతి శాస్త్రము మొదలగు వాటిపై ప్రత్యేక శిక్షణ యివ్వాలి. అలాగే ఆడిట్, అకౌంటు, రెవిన్యూ సర్వీసులకు ఎన్నిక కాబడిన అభ్యర్థులకు ఆ యా విషయాలపై శిక్షణ యివ్వాలి. ఇదే విధంగా బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేసే వారికి కూడా అవసరమైన విషయాలపై శిక్షణ యిప్పించవచ్చు. ఈ విధంగా జరిగినప్పుడు కళాశాలలో యిప్పుడు వుండే రద్దీ తగ్గి ఎవరికైతే ఉన్నత విద్యను అభ్యసించాలనే కోరిక గట్టిగా ఉంటుందో అటువంటివారికి, 'పరిధశోధన' తమ వృత్తిగా ఎన్నుకోదలచినవారికి ఈ కళాశాల విద్య ఉపయోగపడే అవకాశముంటుంది. అపుడే పుట్ట గొడుగులుగా పుట్టుకు వచ్చే ప్రైవేటు విద్యా సంస్థలను అరికట్టవచ్చును. అప్పుడు డిగ్రీలను ఉద్యోగాలకు పనికివచ్చే 'పాస్ పోర్టు'గా పరిగణించడానికి కూడా వీలు వుండదు. ఈ విధమైన సలహాలు విద్యారంగంలో నిపుణులైన వారు, నియమించిన కమిషన్లు అప్పుడు, ఇప్పుడు ఎప్పుడైనా యిస్తూనే వున్నాయి.

కావల్సింది ఆచరణ

కాని ప్రభుత్వమే చొరవ చూపించి ఈ సలహాలను అమలు పరిచేటట్లు చూడలేక పోతున్నది. విచారణ సంఘాలు నియమించేటప్పుడు చూపించే చొరవ, ఆ సంఘాలు వెలిబుచ్చే సలహాలనుకూడా అదే చొరవతో అమలు పరచేటట్లు ప్రభుత్వం చూడాలి. సంస్కరణలు ఏవైనా అమలు పరచడం చెప్పటమంత తేలిక కాదు. ఏమైనా ప్రభుత్వం చొరవ చూపించి సంస్కరణలు అమలు పరచనంతకాలం ప్రతి ఎన్నికల తరువాత వచ్చే ప్రధాన మంత్రితో, విద్యాశాఖ మంత్రితో రేడియోలోనో, దూరదర్శినిలోనో ఉపన్యాసాలు దంచేస్తూనే వుంటారు. మనం వింటూనే వుంటాము. అవును ... వినక ఏమి చేస్తాం మరి? మన చెవులు దానికలవాటు పడినప్పుడు...!

సంతాపం :- శ్రీ కదలి గంగిశెట్టి మరణానికి, పెద్దపవని టి.ఎ. సెంటర్ కార్యదర్శి శ్రీ యం. వీరరాఘవులు మృతికి ప్రకాశం జిల్లాశాఖ కార్యవర్గం సంతాప సానుభూతుల్ని తెల్పి, శ్రద్ధాంజలి ఘటించింది.

సంతాపం :- తూ.గో.జిల్లా తాళ్ళరేవు సమితి టీచరు శ్రీ వి. జీవరత్నం జనవరి 4న గుండెపోటుతో మరణించారు. వారి మృతికి సమితిశాఖ కరపసెంటర్ టీచర్లు తమ గాఢసంతాపాల్ని తెల్పారు.

ఏ సాహిత్యం .... ఎందుకు ? – 6

— శ్రీ కె. యస్.

మనం రోజూ చదువుతుంటాం. ఎందుకు ? పరీక్షలలో ఉత్తీర్ణులు కావడానికి. విజ్ఞాన సముపార్జనకు, కాలక్షేపానికి, సమాజ స్థితిగతులు, యితర ప్రాంతాలవారి జీవన పరిస్థితులు తెలిసికొనడానికి, దైనందిన సమస్యలకు సాహిత్యంలో పరిష్కారాలు లభిస్తాయేమో చూచేందుకు-ఇలా పలురకాల ప్రయోజనాలు ఆశించి చదువుతుంటాం.

కాని ప్రస్తుతం విస్తృతంగా ప్రచారంలో వున్న పత్రికలలో అత్యధికం కాలక్షేపానికి పనికివచ్చేవిగానే వున్నాయి.

ఈ నాటి వారపత్రికలను ప్రధానంగా పోషిస్తున్నది సామాన్య గృహిణులు. భర్త ఆఫీసుకో, స్కూలుకో వెడతాడు. పిల్లలు బడికి వెడతారు. ఒంటరిగా ఇంట్లో వుండాలి. కాలక్షేపానికి పత్రిక తెరవగానే పొరుగింటమ్మ కబుర్లకు వస్తే పత్రిక అవతల పడేసి 'అంతకంటే కావలసిందేముంది' అన్నట్లు కబుర్లతో కాలక్షేపం చేస్తారు. అలాగే పురుషలలో కూడ అత్యధికులు పిచ్చాపాటికి, క్రికెట్ కామెంటరీ, సినిమా యింకా యితర రకాలుగా కాలక్షేపం చేయడానికి, వీలు కలగనప్పుడు దాదాపు అదే విధంగా కాలక్షేపం చేయడానికి వీలయ్యే పత్రికలు తెరుస్తారు. కాలాన్ని ఏదో విధంగా గడపడం వీరికి పెద్ద సమస్య. కాలం కదలక ఘనీభవించి పెద్ద కొండరాతి బండలా అడ్డుకొంటున్నట్టు అనవసర ఆందోళన పడుతుంటారు.

సినిమాలు చూస్తారు. పత్రికలు చదువుతారు. సిట్టూరుస్తారు. అంతా చెత్త అంటుంటారు. కాని చూస్తుంటారు; చదువుతుంటారు. ఎందుకు ? అంటే కాలం గడవడానికంటారు.

కథలలో, నవలల్లో, సినిమాల్లో వాస్తవ పరిస్థితులను చిత్రించడం గమనించి కలవరపాటు చెందేవారూ వుంటారు. "ఏదో కాస్త సరదాగా కాలం గడుపుదామనుకుంటే యిక్కడా కష్టాలు, కన్నీరేనా... అవి ఎలాగూ రోజూ జీవితంలో వుండేవేగా" అని విసుక్కుంటారు.

ఆ మధ్య ఒక పెద్దమనిషి కాలక్షేపం పుస్తకం చదవడం చూచి "మీరూ ఇలాంటి పుస్తకాలు చదువుతుంటారా !" అని అడిగితే, "ఏం చదవమంటారు?" ఎదురు ప్రశ్న వేశాడు. నాకు తోచిన మంచి పుస్తకాల పేర్లు చెప్పాను. "అలాంటివి ఒకటీ అరా చదివాను. దాని నిండా కష్టాలు కడగండ్లు, దగాపడిన తమ్ముళ్ళు, పతితలు, భ్రష్టులు, చెరసాలలు వుంటాయి. పుస్తకం చదివిన తరువాత రెండురోజులు నిద్ర పట్టలేదంటే నమ్మండి. నాదసలే సున్నితమైన మనస్సు" అని చాల బాధపడిపోతూ చెప్పాడు. నిజమే యిలా బాధపడిపోయేవారూ ఉన్నారు. అనునిత్యం సందులు గొందుల్లోనేగాక రాచవీథుల్లో జరిగే అఘాయిత్యాలు, ఆకలి, దరిద్రం, దౌర్జన్యం, దోపిడీలు వీరి కంట బడడంలేదా? దైనందిన జీవితంలోని కటువైన వాస్తవాలు చూడడానికి ఎందుకు నిరాకరిస్తారు ? క్రుళ్ళికంపుగొట్టే రొచ్చులో పొర్లాడుతూ సుగంధపరిమళాలను గురించి ఎందుకు కలలుగంటారు ? చూడడం నిరాకరిస్తే పరిస్థితులు వాటంతట అవి మారతాయా ?

మనం చదవగలం. ఒక కథగాని, నవలగాని చదివిన తరువాత

జీవిత చందాదారులు

సర్వశ్రీ

4351 కె ఆనందకుమారి, ఉండి, ప. గో.
4352 జె. ఆంజనేయులు, ,, ,,
4353 కె.వి. రమణమ్మ. వేములవాడ, తూ.గో
4354 డా॥ టి. గోపాలకృష్ణ, నెల్లూరు
4355 ఐ. అప్పలరాజు, కలిగొట్ల, ప.గో
4356 టి. గుణరాం, నారాయణపురం, ప గో
4358 కె. జీవనలత, నిజామాబాద్
4360 పి. రాఘవులు, వాకాడ, తూ గో
4362 వై. వి. రంగాచార్యులు, బోయపాడు, తూ.గో
4363 జి. కృపారావు, పురుషోత్తమపట్నం, తూ.గో
4364 జి. అన్నమాచార్యులు, అలహాసింగర్ పేట, తూ.గో
4365 పి. ఆదెయ్య, నార్నెపాడు గుంటూరు
4366 జి. నాగులమీరా, దొడ్లేరు ,,
4367 ఎ. ఆంజిరెడ్డి, దొడ్లేరు ,,
4368 పి. శకుంతల, సత్తెనపల్లి, ,,
4369 డి. నరసింహారెడ్డి, దొడ్లేరు ,,
4370 యస్. జనార్ధనరావు, అమరావతి, ,,
4371 యం. మసిలమణి, మట్టచెరువు, తూ.గో
4372 డి. మల్లేశ్వరరావు, పందలపాక ,,
4373 ఎస్. వెంకటేశ్వరరావు, ద్వారపూడి, ,,
4374 అర్. వి. నారాయణ. ఏనుగులదిన్నెపాడు, ప్రకాశం
4375 కె. వేదాంతమ్మ, కోటలపల్లి, ,,
4376 ఎన్. మాలకొండారెడ్డి, మొగుళ్లూరు ,,
4377 ఎ.వి. పద్మనాభరెడ్డి. పాపిరెడ్డిపల్లి, ,,
4378 టి. మేథ్యూ, రామగోపాలపురం, ,,
4379 వి. కొండారెడ్డి, పెద్దగొల్లపల్లి, ,,
4380 కె. వి వి. సత్యనారాయణ, జగన్నాధగిరి, తూ.గో
4381 యం. ముత్తిరెడ్డి, నల్గొండ
4382 కె. సుందరమ్మ, చిలుకూరు, ప.గో

"దీనిలో ఏ సామాజిక సమస్య చర్చించబడింది ? రచయిత చూపిన పరిష్కారమేమిటి?" అనే ప్రశ్నలు వేసుకొని ఆలోచిస్తే ఏది ఉత్తమ సాహిత్యమో, ఏది ప్రక్కదారి పట్టించే సాహిత్యమో గ్రహించగలుగుతాము. ఇలాంటి ఆలోచన సాహిత్యంపై అభిరుచిని పెంచుతుంది. సామాజిక అవగాహనను పెంచుతుంది. దైనందిన జీవితంలో ఎదురయ్యేసమస్యలు, ఆ సమస్యలకు గల మూలకారణాలను తెలిసికొనేట్లు చేస్తుంది. తద్వారా సమాజంలో పనిగట్టుకొని ప్రచారం చేయబడుతున్న తప్పుడు ధోరణులనుఎదుర్కొని రానున్న సువ్యవస్థితమైన సమాజ స్థాపనకు అవసరమైన భావవిప్లవానికి చేయూతనిచ్చిన వారమౌతాము.

ఉద్యమ గీతి !

రచన – 'సూర్య', తిరుపతి

ఓ నా సోదరీ సోదరులారా !
రంగు రంగుల కలల ఆకాశంలో
బ్రతుకుతెరువు వెదుకు
ఆశాపాశాల బంధితులారా !

బ్రతుకు పూలబాటగాదు
భావి రాచబాట గాదు
రక్తి ... ముక్తి సూచించే
హరికథల హరివిల్లు గాదు.

గత కాలపు లోగిళ్ళలో
రాచరికాల వాకిళ్ళలో
'బతకలేని భావనం
బడిపంతులి జీవనం'
— అది ఆనాటి మాట !
'బతుకుదీర్చ భావనం
బడిపంతుని జీవనం'
— అది యీనాటి బాట !

నాడు నేడులమధ్య వారధి
నేడు - రేపటి ఐక్య సారధి
ప్రగతికి సోపానమన్నది
'ఐక్య ఉద్యమ' అనుభవం !
అనేక పోరాటాల సారం :

ఓ మధ్య తరగతి బుద్ధి జీవులారా
'యు.టి.యఫ్.' ప్రగతిభానుడదుగో !
గిరి నిర్గత ఝరిపాతం
ధనువర్జిత శరవేగం
కావాలిప్పుడు ...

దివి హెచ్చిన రవితేజం
భువి మెచ్చిన సమభావం
కావాలిప్పుడు ...

ప్రతి కలమూ ... ప్రతి హలమూ
ప్రతి దళమూ ... ప్రతి బలమూ
కావాలిప్పుడు ...

జనంలో మనం కలిసి
మనం జనం కలసి మెలసి
బాధ్యతల నెరవేర్చుకొంటూ
హక్కుల రక్షించు కొందాం
జగతిలో పురోగమిద్దాం !
ప్రగతి బావుటా ఎగరేద్దాం !!

(ఫిబ్రవరి 2న తిరుపతి విద్యా సదస్సులో చదివిన గేయం)

4883 జి. సాల్మన్, ఈతకోట, తూ.గో
4884 కె. వెంకటాచార్యులు, రాళ్ళగుట్టపేట, తూ.గో
4885 వి. వెంకటేశ్వరరావు, కొత్తపేట. ,,

వరంగల్ డి. యి. ఓ. ఆఫీసుముందు ధర్నాకు నిర్ణయం

వరంగల్ జిల్లా యు. టి. యఫ్. కార్యవర్గ సమావేశం 24-2-85న వరంగల్లులో శ్రీ ఎన్. సోమయ్య అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ వై. జి. శౌరయ్య కృషి రిపోర్టు యిచ్చారు. వివిధ సమితిశాఖల ప్రధాన బాధ్యులు సభ్యత్వ, పత్రికా, జనరల్ ఫండ్ క్యాంపెయిన్లపై నివేదిక లిచ్చిన తర్వాత జిల్లాలో వివిధ స్థాయిల్లో పేరుకొనివున్న అపరిష్కృత సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది.

ముఖ్యంగా డి. ఇ. ఓ. ఆఫీసులో ఏ సమస్యా పరిష్కారం గావటంలేదని, విపరీత తాత్సారం... నిర్లక్ష్యవైఖరీ అవలంబింపబడుతున్నదని... అవినీతి అంతిమస్థాయికి చేరుకున్నదని, మెమోరాండా లిచ్చినా, రాయబారాలు జరిపినా ఫలితం కన్పించటంలేదని అందువల్ల మార్చి 11న డి. ఇ. ఓ. కార్యాలయం ముందు ధర్నా జరపాలని కార్యవర్గం నిర్ణయించి దానికి చర్యలు తీసుకొన్నది.

విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల సంయుక్త కార్యవర్గ సమావేశం

యు.టి.యఫ్. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల విస్తృత సంయుక్త కార్యవర్గసమావేశం విజయనగరంలో 24-2-85న ఆ జిల్లాశాఖ అధ్యక్షుడు శ్రీ జె. అప్పలనాయుడు అధ్యక్షతన జరిగింది. మూడుజిల్లాల్లోగల ఉద్యమాన్ని సమీక్షించి దానిని ముందుకు తీసుకుపోవటానికి కార్యకర్తలు దృఢదీక్ష ప్రకటించారు.

విశాఖజిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ డి. చక్రరావు రిపోర్టు ఇస్తూ ఏజన్సీ సమస్యలు పరిష్కారంగానందున ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారనీ, రాష్ట్రశాఖ సహకారంతో పరిష్కారకృషి జరగాలని అన్నారు. అనంతగిరి, మంచింగుపుట్టు బాధ్యులు ఆసమస్యల తీవ్రతను వివరించి తమ ఆవేదనను వెళ్ళబుచ్చారు.

విజయనగరంజిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ యం కృష్ణమూర్తి రిపోర్టుయిస్తూ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని ఉద్బోధించారు. సమస్యా పరిష్కారకృషి తీవ్రంచేయాలన్నారు.

శ్రీకాకుళంజిల్లాఅధ్యక్షుడు శ్రీ పి మహేశ్వరరావు ప్రసంగిస్తూ జిల్లాలో నూతన శాఖలు వస్తున్నాయని, పెండింగ్ సమస్యలు వేధిస్తున్నాయని అన్నారు.

మూడుజిల్లాల ప్రధాన కార్యకర్తలు సమన్వయించుకొని ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని, రాష్ట్రనాయకుల పర్యటన విస్తృతంగా జరగాలని తమ అభిప్రాయాలు వెళ్ళబుచ్చారు.

ముఖ్యంగా ఎ.పి.టి.యఫ్. వారు యు.టి.యఫ్.పై సాగిస్తున్న విషప్రచారం, ఫేప్టో కన్వీనర్ల పేరుతో పెడుతున్న అడ్డంకులు, అరాచకచర్యలు ప్రతినిధులు వివరించటం జరిగింది.

పిదప కృష్ణమూర్తిగారు ప్రతిపాదించగా స్పెషల్ టీచర్లకు టైంస్కేలు యివ్వాలని, ఫేప్టోకిచ్చిన హామీలు ప్రభుత్వం అమలు పరచాలని, ఏజన్సీ ఉపాధ్యాయుల చిరకాల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని, ప్రావిన్షలైజేషన్ సౌకర్యాన్ని వెంటనే ఇవ్వాలని వివిధ తీర్మానాలు ఆమోదింపబడ్డాయి. —o—

భాషా పండితులు ప్రధానోపాధ్యాయ పదవికి అనర్హులా?

— టి. సాంబయ్య, గ్రేడ్ I తెలుగు పండిట్, బికనూర్, నిజామాబాద్ జిల్లా.

పంచాయతీరాజ్ విద్యా సంస్థలలో పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయుల నియామక విధానమును వివరించుచు వెలువడిన జి ఓ 33 తేది 25-1-1966 నందు, ప్రధాన ఉపాధ్యాయుల పదోన్నతి సందర్భమున సిద్ధపరచబడు జాబితాలో పాఠశాల సహాయోపాధ్యాయులతో పాటు, పరిశీలనా సమయమునకు బి.యిడి పట్టభద్రులైన గ్రేడ్ I భాషా పండితుల మొత్తం సర్వీసును పరిగణనలోనికి తీసుకొని వీరిని కూడా చేర్చవలయునని పేర్కొనబడినది.

సమస్యాతోరణం

కాని ప్రొవిన్షలైజేషన్ తర్వాత పంచాయతీ రాజ్ విద్యాసంస్థలోని అధ్యాపకుల సర్వీసు, నియామక నిబంధనలను పొందుపరచుచు వెలువడిన జి.ఓ 278 తేది 20-6-1983 నందు గ్రేడ్ I భాషా పండితులు తమతో సమాన విద్యా యోగ్యతలు, బాధ్యతలు కలిగి సమాన వేతన పరిమాణములను అనుభవించుచున్న పాఠశాల సహాయోపాధ్యాయుల గ్రూపునందు కాకుండా, ద్వితీయ శ్రేణి భాషాపండితులు, సెకండరీ, హయ్యర్ గ్రేడ్ అధ్యాపకులతోపాటు పేర్కొనబడినారు. ఎక్కడ పేర్కొనబడినప్పటికిని హెడ్మాష్టర్ల ప్రమోషన్ కేవలము పాఠశాల సహాయోపాధ్యాయులకే పరిమితము చేయబడినది. నూతనముగా అభివృద్ధికరమైన అవకాశములనిచ్చి ప్రోత్సహించుటకు మారుగా జి ఓ. 33ని రద్దుపరచుచు ఉన్న ప్రమోషన్ అవకాశములను కూడ తొలగించుట మిక్కిలి శోచనీయము.

పట్టభద్రులైన భాషాపండితులకు బి యిడి. సహాయోపాధ్యాయులతో పాటు హెచ్. యం. ఎకౌంట్ పరీక్షకు కూర్చొను అవకాశం కూడా కల్పింపబడియున్నది. 1961, 1969, 1974, 1978, పే స్కేళ్ళలోను అర్హతగల గ్రేడ్ I భాషాపండితులకు, అర్హతగల పాఠశాల సహాయోపాధ్యాయులతోపాటు సమానవేతన నిర్ణయం జరుగుచుండుట సర్వజన విదితము. అట్టి తరుణమున పదోన్నతి విషయంలో వ్యత్యాసముండుట అసమంజసము.

వేతన శ్రేణులలోని వ్యత్యాసములను తగ్గించుచు రీగ్రూపింగ్ చేయబడిన పిదప ప్రమోషన్ ఛానల్స్ వివరిస్తూ విడుదల చేయబడిన జి.ఓ. 167 తేది 9-3-1984 నందు ప్ర. ఉ. పదోన్నతికి అర్హతకల వారి జాబితాలో పాఠశాల సహాయోపాధ్యాయులతోపాటు భాషా పండితులు, ఫిజికల్ ఇన్స్పెక్టర్లు మరియు ఫిజికల్ డైరెక్టర్లు పేర్కొనబడినారు. కాని యీ ఉత్తర్వులో జి ఓ. 278 నిర్దేశింపబడలేదు. తత్కారణమున అమలు జరుపుటలో అధికారులకు, అభ్యర్థులకు అవగాహనలో సమన్వయము కుదురుటలేదు.

జి.ఓ. 167లో మామూలుగా By promotion the - Follwing order off Preference from any of the qualified Persons in the Categories of (1) SA I (2) SA II (3) P.G.Asst (4) L.P.Govt (5) Insp, of Phy & Phy. Directers Grade I (6) Phy. Directors Grade II అని ఉన్నది. అయితే క్ర.సం. 1 లోని అర్హతగల వారందరికీ పదోన్నతి లభించిన పిమ్మటనే క్ర.సం. 2 లోని వారికి తరువాత 3, 4, 5, 6లో పేర్కొన్న బడిన వారికి ప్రమోషన్‌లభించునని అధికారులు మరియు బి.యిడి. సహాయోపాధ్యాయులు వాదిస్తున్నారు.

అట్లు భావించినచో 1, 2 తరువాత పేర్కొనబడిన వారికి సర్వీసు మొత్తంలోకూడా ప్రమోషన్ అవకాశంవచ్చుట కల్ల. ఎందులకనగా 1, 2 క్యాడర్లలో అర్హతలు లేనివారంటూ ఉండుటజరుగదు. ఎప్పుడూ అర్హతగలవారు మిగిలియే ఉందురు.

కాన పైన పేర్కొనబడిన అన్ని క్యాడర్లలో సంబంధిత క్యాడర్ క్వాలిఫైడ్ సర్వీసు ఆధారంగా జాబితా సిద్ధపరచి బి.యిడి. మరియు హెచ్.యం. ఎకౌంట్ టెస్టు పరీక్ష పూర్తిచేసిఉన్న వారికి సీనియారిటీ ప్రకారంగా పదోన్నతి నొసంగవలసియుంటుంది. ఒకవేళ పై 6 క్యాడర్లలో సమానత యేర్పడినయెడల క్ర.సం. 1, 2, 3,...లోని వారికి క్రమముగా పదోన్నతి కల్పించుట న్యాయము. లేక ప్రత్యేక కోటా పద్ధతియేర్పరచవలెను.

ప్రధానోపాధ్యాయ పదోన్నతికి సర్వీసు అనగా బి. యిడి పూర్తిచేసినప్పటినుండి మాత్రమే క్వాలిఫైడ్ సర్వీసుగా పరిగణింపవలెనని కొందరు సోదరులు నొక్కివక్కాణిస్తున్నారు. పాఠశాల సహోపాధ్యాయులు బి. యిడి. పూర్తిచేసినప్పటినుండి క్వాలిఫైడ్ సర్వీసు కలవారుగా పరిగణింపబడుదురు. అట్లే భాషాపండితులు, ఫిజికల్ డైరెక్టర్లు, పర్యవేక్షకులు సంబంధిత క్యాడర్ శిక్షణ పూర్తి చేసినప్పటినుండి క్వాలిఫైడ్ సర్వీసు కలవారుగా పరిగణింపబడుచున్నారు. వీరికిగూడ శిక్షణాకాలంలో సంబంధిత విషయములతోపాటు పాఠశాల నిర్వహణా విధానముకూడ బోధింపబడుచున్నది.

ప్రమోషన్ విధానములో ప్రస్తుత మవలంబింపబడుచున్న అంశములను పేర్కొనుట అప్రస్తుతము కాదు. బి యిడి. విద్యా యోగ్యతగల ఎస్. జి. బి టి. అధ్యాపకులకు సంబంధిత క్యాడర్ లోని క్వాలిఫైడ్ సర్వీసు ఆధారముగా పాఠశాల సహాయోపాధ్యాయులుగా ప్రమోషన్ ఇచ్చుచున్నారు. కాని ప్రమోషన్ పొందవలసిన క్యాడర్ ఎస్. ఎ. యొక్క విద్యార్హతయగు బి. యిడి. పూర్తిచేసినప్పటినుండి క్వాలిఫైడ్ సర్వీసు గణిస్తూ ఇచ్చుటలేదు.

అట్లే ప్రధాన ఉపాధ్యాయుల విద్యార్హతయగు బి. యిడి హెచ్. ఎం. ఎకౌంటెంట్ పరీక్ష పూర్తిచేసినప్పటినుండి క్వాలిఫైడ్ సర్వీసుగా పరిగణిస్తూ కాకుండా సంబంధిత క్యాడర్‌లోని పరిపూర్ణ యోగ్యతా సర్వీసు ఆధారముగా బి. యిడి. ఎకౌంటెంట్ పరీక్ష పూర్తిచేసిన యెడల ప్రధాన ఉపాధ్యాయుల పదోన్నతి ఇవ్వవలసియుంటుంది, కాని ఈ వాదనను కొందరు సోదరులు హెచ్. యం.

పెండింగ్ సమస్య-పరిష్కారమార్గం

టి. జి. కృష్ణమూర్తి, క్రోసూరు,గుంటూరుజిల్లా.

బాలసేవికా శిక్షణ పొందిన వారు నెం 1413 విద్య తేది 3-6-66 ఉత్తరువు ననుసరించి ప్రాథమిక పాఠశాలలలో సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులుగా (డి. ఎస్. సి, నాన్ డి. యస్. సి.) నియమిం పబడి పనిచేయుచున్నారు. విద్యాశాఖ వారి మెమో. నెం. 5027 హెచ్ 1/77-7 తేది 9-5-80 ఉత్తర్వు ననుసరించి 9-5-80 తేది తరువాత బాలసేవికా శిక్షణ పొందిన వారిని ప్రాథమిక పాఠశాలలలో వియమింపరాదని నిషేధం విధించినారు. తదుపరి ఎవరును నియమింపబడి యుండలేదు.

9-5-80 తేదీకి ముందు నియమింపబడిన వారికి "స్వల్పకాలిక శిక్షణ" ఇప్పించ వలసినదిగా పలుమార్లు ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయ ప్రతినిధులు ప్రభుత్వ దృష్టికి తెచ్చుట అందుపై జి.ఓ యం. యస్. నెం. 1096 విద్య తేది. 22-9-81 ఉత్తరువుద్వారా నిషేధానికి ముందు నియమింపబడిన వారినందరును 5 నెలల స్వల్ప కాలిక శిక్షణకుపంపమని ఆదేశించినారు. జిల్లాలలో అవకతవకల వలన కొందరిని మాత్రమే శిక్షణకు పంపినారు. ఇంకనూ అన్ని జిల్లాలలో కొద్ది సంఖ్యలో శిక్షణ పొందక మిగిలిపోయినారు. వీరు త్రిశంకు స్వర్గ ములో మిగిలియున్నారు.

మిగిలిన వారికి స్వల్పకాలిక శిక్షణ యిప్పించవలసినదిగా పలు మార్లు ప్రభుత్వదృష్టికి తెచ్చుట అందుపై డైరక్టరుగారు 1983లో జిల్లా విద్యాశాఖాధికార్లను శిక్షణ పొందిన మిగిలిన వారి వివరములు పంపవలసినదిగా కోరియున్నారు. సమాచారము పంపికూడ సంవత్స రము దాటినది. వీరు యింత కాలముగా, ఇంక్రిమెంట్లు,సర్వీసు భద్రత, శలవు సదుపాయములు పొందలేక పోవుచున్నారు.

రాష్ట్రము మొత్తము మీద వీరి సంఖ్య ఒక సెక్షనుకు గూడ సరిపడు సంఖ్యలోలేనట్లు తెలియచున్నది. వీరు గత 10 సంవత్సర ములుగా సర్వీసుచేస్తూ బోధనానుభవము కల్గియున్నందున ట్రైనింగు లేకుండ పూర్తిగా ఎగ్జంషన్ యిప్పించుట ఎంతైన అవసరము. ఆ విధంగా వీరి చిరకాల సమస్య తీరగలదు. ఇందుకు ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయ ప్రతినిధులు పూనుకోవాలని కోరుతున్నాను.

జిన్నూరు సెంటర్ :- 1985 సంవత్సరానికి సెంటర్, కార్యదర్శిగా యు. టి. యఫ్. అభ్యర్థి శ్రీ టి. నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రమోషన్ విధానము వేరు, మిగతా ప్రమోషన్ విధానము వేరుగా వుండునని త్రోసిరాజనుచున్నారు.

కావున పైన క్రోడీకరింపబడిన అంశములను సాకల్యంగా పరిశీలించి నిష్పక్షపాత వైఖరితో నిర్మాణాత్మక సూచనలను, అభి ప్రాయములను ప్రతికాముఖంగా పాఠకులు నిర్మొహమాటంగా ప్రక టిస్తారని, సంఘ నాయకులు తగిన ప్రతిపాదనలు చేస్తారని ఆశిస్తున్నాను.

ప. గో. జిల్లాకు : డి. అన్నపూర్ణ, సెకండరీ గ్రేడ్, నారం వారి గూడెం, అశ్వారావుపేట సమితి, ఖమ్మంజిల్లా.

కె. కామేశ్వరశర్మ, గ్రేడ్ II తెలుగుపండిట్ పి. యస్. యు. పి. యస్. తాళ్ళవలస, భీమునిపట్నం సమితి, విశాఖజిల్లా,

బుట్టాయగూడెం సమితికి:- చంద్రశేఖరరావు, సెకండరీ గ్రేడ్, (పోడూరు సమితి) మంగలిపాలెం, పి. పిల్లూరు పోస్టు, వయా మారుటేరు 534128.

నెల్లూరు జిల్లాకు : కె. విజయలక్ష్మి హైయర్ గ్రేడ్, పి. యస్. పి. స్కూలు నెం I, బొమ్మిడి పోస్టు (వయా) తాడేపల్లి గూడెం, ప. గో. జిల్లా.

ప్రకాశం జిల్లాకు : పి. గురుచంద్రప్రసాద్, సెకండరీ గ్రేడ్, పి. యస్. యు. పి. స్కూలు, దివాన్‌చెర్వు, కోరుకొండ సమితి, తూ. గో. జిల్లా.

తూ. గో. జిల్లాకు : వి. రంగారావు, సైన్సు బి యిడి, జడ్.పి. హైస్కూలు, కేశవరం,(వయా)యండగండి, ప గో. జిల్లా 534 186.

సామర్లకోట సమితికి : యన్. జయలక్ష్మి, హిందీపండిట్, యు. పి. స్కూలు, కంతేరు (పెనుమంట్ర సమితి) ప. గో. జిల్లా.

యన్. చంద్రశేఖరరావు, సెకండరీ గ్రేడ్, పి.యస్ ఇ.యస్. కొమ్మర (పెనుమంట్ర సమితి) ప. గో. జిల్లా.

రంగారెడ్డిజిల్లాకు :- టి. శాంతి, బి. యస్. సి., బి. యిడి., (యస్. యస్.) జడ్. పి. హెచ్. యస్., ఉండి - 534 199.

టీచర్లకు బకాయి చెల్లింపు

యు.టి.యఫ్. గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఎల్. నారాయణ ఒక ప్రకటనలో గుంటూరు జిల్లా పరిషత్ స్కూల్స్‌లో అన్ని ఎయిడెడ్ పోస్టులలో పనిచేయు ఉపాధ్యాయులకు డిసెంబరు వరకుగల జీతాల బాకీలను ఫిబ్రవరి నెల జీతాలతో ఇస్తారని తెలిపారు.

పండుగ అడ్వాన్సులు జిల్లా పరిషత్ ఉపాధ్యాయులందరికి ఇస్తారని దరఖాస్తులు వెంటనే పంపించాలని. పంచాయతీ సమితులకు ఈ వారంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎలాట్‌మెంటు ఇస్తారని, సమితి లోని ఉపాధ్యాయులుకూడా ఆయా సమితులకు దరఖాస్తులు పంపించు కోవాలని తెలిపారు.

1983 ఫిబ్రవరి ఇరవైమూడు తరువాత 85 ఆగస్టు నాలుగు వరకు రిటైర్ అయి లేక స్టేలో ఉండి రిటైర్ అయినవారికి యాభై ఎనిమిది సంవత్సరాలు ఎప్పుడు నిండితే అప్పటి వరకూ ఇంక్రిమెంట్సు నోషనల్ ఫిక్సేషన్‌చేస్తారు. హైస్కూలు వారు ఆయాప్రధానోపాధ్యా యుల ద్వారా మంజూరు చేయించుకొని ఆయా సంబంధిత అధికారు లకు పంపించుకోవాలని కోరారు.

పది సంవత్సరాలు, పదిహేను సంవత్సరాల స్కేళ్ళ ఫిక్సేషన్ జిల్లా పరిషత్‌లో చేస్తున్నారు. ఇంకా ఫిక్సేషన్ జరగనివారు వెంటనే ప్రపోజల్సు సర్వీస్ రిజిష్టరుతో సహా ఆయా ఆఫీసులకు పంపాలని కోరారు.

మనము మన ఆరోగ్యము

సిగరెట్లు మానడం ఎలా ?

ధూమపాన ప్రియుడిగా నాకున్న అనుభవం ఎక్కువ. ఈ మధ్యే సిగరెట్లు మానేశాను. అందువల్ల సిగరెట్లు తాగని రోజుల కన్నా తాగిన రోజులే ఎక్కువ. ఆరోగ్యాన్ని హరించివేసి ఆయుష్షను తగ్గించే ఈ దురలవాటుకు స్వస్తి చెప్పేందుకు మీరు ప్రయత్నిస్తున్నట్లయితే నా అనుభవాలు మీకు ఉపయోగకారి కాగలవేమో చూడండి.

సంవత్సరాలతరబడి ఈ అలవాటున్న వారు ఒక్కసారిగా మానివేయాలంటే చాలా కష్టం. మనస్సునదుపు పెట్టుకునే శక్తి చాలా అవసరం. ఒక్కసారి గనుక ఖచ్చితమైన నిర్ణయం తీసికుంటే అతను ఒక్క రోజులోనే ధూమపానం మానివేయగలడు.

అలాంటి కేసుల్లో మనస్తత్వ శాస్త్రవేత్తలు మీ మనస్సుకి విధంగా చెప్పుకోమని అంటున్నారు.

సిగరెట్టు నాకు రోత పుట్టిస్తోంది.

సిగరెట్టు తాక్కపోతే నేనింకా బాగా పని చేయగలను.

సిగరెట్టు అవసరం నాకెంతమాత్రం లేదు.

— అయితే ఈ మూడు విషయాలు మీరు మనసుకి చెప్పుకున్నా వాటి ప్రభావం కనిపిస్తుందా అన్నది ఖచ్చితంగా చెప్పలేము. అది మీ మనస్థయిర్యాన్ని బట్టి వుంటుంది.

అయితే సిగరెట్లు మానేందుకు నేను ఎన్నుకొన్న మార్గం విభిన్నమైనది. అంతకు ముందు నేను రోజుకు 40 సిగరెట్లు తగలేసే వాణ్ణి. అలాంటివాణ్ణి ఒక్కసారిగా సిగరెట్లు మానేయమంటే ఎలా చెప్పండి ? అందుచేత సిగరెట్లు క్రమంగా తగ్గించుకుంటూ వచ్చాను. అందుకు నేనీ క్రింది సూత్రాలు పాటించాను.

మొదటిది : ఓ సిగరెట్టు వెలిగించే ముందు మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. నిజంగా ఇప్పుడు సిగరెట్టు తాగటం అవసరమా ? అని. ఎంత కాదనుకున్నా ఈ పద్ధతి మీరు తాగే సిగరెట్ల సంఖ్య మీద గణనీయమైన ప్రభావం చూపుతుంది. ఎంతటి ధూమపాన ప్రియులైనా ఈ సూత్రాన్ని పాటిస్తే వారి సిగరెట్ల సంఖ్య సగానికి తగ్గుతుంది. ఇక్కడ ప్రధానంగా ఒక విషయం చెప్పాలి. అసలు సిగరెట్లు మానేయాలి అన్న సంకల్పం ముందు మనిషికి వుండాలి. ఆ సంకల్పం లేనిదే ఏ చిట్కాలు అనుకరించీ ఉపయోగం లేదు.

రెండో అంశం : నడుస్తున్నపుడు గానీ, మెట్లెక్కేటపుడు సిగరెట్లు తాగకండి. శారీరక శ్రమ చేస్తున్నపుడుగానీ, చేసిన వెంటనే గానీ సిగరెట్లు తాగటం చాలా హానికరం. ఎందుకంటే అప్పుడు మనం గట్టిగా దమ్ము లాగుతాం. ఫలితంగా క్యాన్సర్‌కు ప్రధమ హేతువైన కార్సినోజెనిక్ అంశలు ఊపిరి తిత్తుల్లోని మారుమూల భాగాల్లోకి కూడా చొచ్చుకుపోతాయి.

మూడో రకం : భోజనం చేస్తూ సిగరెట్టు త్రాగేవారు కొందరున్నారు. అది చాలా హానికరం. ఆకలిగా వున్నప్పుడూ, పొద్దుటే ఏమీ ఆహారం తీసుకోకుండా సిగరెట్లు తాగకండి. ఎందుకంటే సిగరెట్టులోని విషపూరిత అంశలు ఉదరానికి చెందిన శ్లేష్మపు అంచులను త్వరగా దెబ్బ తీస్తాయి. అతి త్వరగా రక్త ప్రసరణను కలుషితం చేస్తాయి.

నాలుగో అంశం : సిగరెట్టును ఎప్పుడూ చివరంటా తాగొద్దు. సిగరెట్టు చివరి భాగంలోనే అత్యంత విషపూరితమైన నికోటిన్ సమృద్ధిగా వుంటుంది. అంచేత సగానికి కొద్ది పైగా కాల్చిన వెంటనే సిగరెట్టు పీకను పారేయండి. ఇంకా మంచి పద్ధతేమిటంటే సిగరెట్టును రెండు మూడు దమ్ములు పీల్చి పారేయడం. అంటే గుండె అవిసిపోయేలా కాదండోయ్ :

ఐదో అంశం : రోజూ మనం ఎన్ని సిగరెట్లు తాగుతున్నామో లెక్కెట్టుకోండి. రోజు రోజుకూ వాటి సంఖ్యను తగ్గించుకుంటూ రండి మధ్య మధ్యలో ఒక రోజంతా సిగరెట్టును తాక్కండి. ఈ సూత్రాలనన్నింటినీ పాటించండి. కొద్ది రోజులకు సిగరెట్టుమీద దానంతటదే వ్యామోహం చస్తుంది.

— వెంక్ వన్

విజ్ఞానవీధి

మానవుడూ - యంత్రమూ

— శ్రీ కదలి సత్యనారాయణ, కేశనకుర్రు, తూ. గో.

మానవ శరీరంలోని కొన్ని భాగాలు మనం నిత్యం గమనించే యంత్రాల మాదిరిగా పనిచేస్తాయి. వాటి పోలికలు ఈ క్రిందివిధంగా విశ్లేషీకరించవచ్చును.

గుండె – విద్యుత్ మోటారు పంపుసెట్

కన్ను – కెమెరా

చెవి, స్వరపేటిక – టేప్‌రికార్డరులోని మైకు, స్పీకరు

ముక్కు - ఎయిర్‌ఫిల్టర్

నోరు – యంత్రంలో ఇంధనం నింపే ద్వారం

చర్మం - ఎయిర్‌కండిషన్

మెదడు - కంప్యూటర్

నాడీమండలం – విద్యుత్ సంకేతాలు పంపే తీగలు

రక్తనాళాలు – ఇంధనపు టాంకునుండి ఇంధనం తీసుకుపోయే గొట్టం

దంతాలు – పిండిమరలు

ఊపిరితిత్తులు-యంత్రానికి ఆక్సిజన్‌సరఫరాజేసే కార్బ్యురేటర్.

కాళ్ళు, చేతులు – యంత్రం నిలబడటానికి, పనిచేయటానికి ఉపయోగపడే సాధనాలు. ('సైన్స్ బులెటిన్' సౌజన్యంతో)

సభలు రాయబారాలు

ఉపాధ్యాయులకు కూడా తాత్కాలిక సాయం ఇవ్వాలి

కడప జిల్లా పర్యటనలో యు. టి. యఫ్. నాయకుల డిమాండ్

ప్రభుత్వ ఉద్యోగులు రీ గ్రూపింగ్ వేతనాల సాధనకు, పే-రివిజన్ ఒప్పందం కుదుర్చుకొని, తాత్కాలిక సాయంగా రు. 35లు రు 75 లు ప్రభుత్వంనుండి సాధించినందుకు అభినందనలు తెల్పుతూ సదరు తాత్కాలిక సహాయం ఉపాధ్యాయులకు లేదని జి. ఓ లోను, పత్రికా ప్రకటనలోను పేర్కొనటం సరిగాదని ఆ సాయం ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేయాలని యు టి. యఫ్. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి ఫిబ్రవరి 20, 21, 22, 23 తేదీలలో నాల్గు రోజులపాటు కడప జిల్లా పర్యటన చేస్తూ వివిధ సమావేశాల్లో ఉద్ఘాటించారు.

ఉపాధ్యాయులకు రీ గ్రూపింగ్‌లో స్టేజి బెనిఫిట్ రు. 10-15లు తప్ప అంతకు మించి లాభించలేదని, ప్రభుత్వ ఉద్యోగులు 10-15 సం॥ల స్కేలు 1981లో పొందగా ఉపాధ్యాయులకు అది 82 డిశంబరు నుండి వర్తింపజేయబడిందనీ కాన ప్రభుత్వం ఉపాధ్యాయులను తాత్కాలిక సహాయం నుండి మినహాయించడం అసంబద్ధం, అక్రమమూ అని, వెంటనే ఇంటీరియం రిలీఫ్ ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ పర్యటనలో శ్రీ వెంకటస్వామితో పాటు రాష్ట్రశాఖ ఉపాధ్యక్షులు శ్రీ జి.సి. లక్ష్మిరెడ్డి, జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివశ్రీ, డి. రామిరెడ్డిగార్లు జిల్లాలో దశంగా పర్యటించి యు. టి. యఫ్. చరిత్ర, ఫేప్టో విజయాలు వివరించి ఉపాధ్యాయుల్ని ఉత్తేజపరిచారు.

20 వ తేదీన సిద్దవటం సమితిలోను, 21, 22 తేదీలలో కడప పట్టణంలోని హైస్కూళ్ళలోనూ, 23 రాజంపేట సమితి హైస్కూళ్ళలోను, చక్రంపేట మొదలగు సెంటర్ క్లాసులలోను ఉద్యమ వాణిని వినిపించటం జరిగింది. ఉపాధ్యాయులు అప్పటికప్పుడు సంఘ సభ్యులు గాను, ఐక్య ఉపాధ్యాయ పత్రిక చందాదారులుగాను చేరి సంఘ కార్యక్రమాలకు తమ మద్దతు తెల్పారు.

ఈ పర్యటనలోనే సిద్దవటం సమితి బి. డి. ఓ., ఇతర అధికారుల్ని కలిసి సమస్యా పరిష్కారంలో చూపుతున్న నిర్లక్ష్య వైఖరికి తీవ్ర నిరసన తెల్పి, తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేయటం జరిగింది. 15 రోజుల్లో సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని అధికారులు హామీనిచ్చారు. పోరుమామిళ్ళ సమితి అధికారుల్ని కలిసి శ్రీ విక్టర్, శ్రీ ఆరెన్ మొదలైన ఐదు మంది సమస్యా పరిష్కారంలో బి.డి ఓ. పక్షపాత వైఖరిని నిరసించి వెంటనే పరిష్కరించకపోతే ప్రత్యక్ష చర్య గైకొందుమని హెచ్చరించటం జరిగింది.

ఈ పర్యటన జిల్లా ఉద్యమానికి ఊపు తేవటమేగాక, ఉద్యమ విస్తృతికి విశేషంగా తోడ్పడింది.

గణపవరం సమితి ద్వితీయ విద్యా, వైజ్ఞానిక సభలు

పశ్చిమగోదావరి జిల్లా గణపవరం సమితి యు. టి యఫ్. ద్వితీయ విద్యా, వైజ్ఞానిక మహాసభలు గణపవరంలో ఫిబ్రవరి 16, 17 తేదీలలో అత్యంత వైభవంగా జరిగాయి.

మహాసభలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత శ్రీ కె. ఆదిశేషుడు, రాష్ట్రప్రభుత్వ అవార్డు గ్రహీత శ్రీ షేక్ మస్తాన్‌సాహెబ్‌లను గణపవరం సమితి అధ్యక్షులు శ్రీ పుష్పాల హేమసుందర వెంకట రమణ సన్మానించారు.

రాష్ట్ర యు. టి. యఫ్. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి మహాసభలను ప్రారంభిస్తూ విద్యా ప్రయోజనాలు సమాజంలో అట్టడుగు వర్గాలవారికి కూడా అందినరోజే సమాజం చైతన్యవంతం అవుతుందని ఈ కృషిలో ఉపాధ్యాయులు కూడా అన్నివర్గాల ప్రజల సమస్యలను అవగాహన చేసుకొని వాటి పరిష్కారానికి తమవంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని అన్నారు.

నేటి విద్యా విధానాన్ని సమాజ అవసరాలకు అనుగుణంగా మార్పుచేయాలనీ, వృత్తివిద్యకు అధిక ప్రాధాన్యత నివ్వాలని విద్యా గోష్ఠికి అధ్యక్షత వహించిన శ్రీ డి. వి. కోటేశ్వరరావు ప్రసంగిస్తూ అన్నారు. సాహిత్య ప్రయోజనం సంతోషపరచటమే కాకుండా సమాజాన్ని చైతన్యపరచేదిగా కూడా వుండాలనీ, ప్రజల కష్టసుఖాలను ప్రతిబింబించే సాహిత్యమే పదికాలాలపాటు వుంటుందని రాష్ట్ర యు. టి. యఫ్. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. నరహరి అన్నారు.

విద్యాస్థాయిపై భౌతిక పరిస్థితుల ప్రభావముంటుందనీ, విద్యావసరాలకు తగినట్లు విద్యా వసతులుకూడా పెరిగినప్పుడే విద్యా ప్రమాణాల పెరుగుదల సాధ్యమవుతుందని రాష్ట్ర యు. టి. యఫ్. అధ్యక్షులు, ఎం ఎల్. సి. శ్రీ డి. రామిరెడ్డి ఉపన్యసిస్తూ అన్నారు. ఉపాధ్యాయ ఎం. ఎల్. సి. శ్రీ డి. శివరామరాజు ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల సమస్యల సాధనలోనూ, వారిని చైతన్యపరచడంలోనూ యు. టి. యఫ్. చేస్తున్న కృషిని ప్రశంసించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ కె. రామవరాజు, శ్రీ ఎస్. ఆర్. పోలిశెట్టి ఇతర సమితి నాయకులు మహాసభలో సందేశాలిచ్చారు.

ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో శ్రీ సలాది భాస్కరరావు "నర్తనశాల", శ్రీ వేమూరి సత్యనారాయణ శర్మ బృందంవారి "పల్నాటియుద్ధం" ప్రతినిధుల్ని ఉత్తేజపరచాయి.

పెరవలి సమితి ప.గో. తణుకు నెం. 1 సెంటర్ : కార్యదర్శి శ్రీ వి. వి. రమణ, సహాయకార్యదర్శి శ్రీ వి. చలపతిరావు.

మ.నగర్ కలెక్టర్ కార్యాలయంముందు పికెటింగ్

ఫేప్టోదశలవారీ పోరాటకార్యక్రమంలో భాగంగా 19-2-85న జిల్లాకలెక్టర్స్ కార్యాలయం ఎదుట దిక్కులు పిక్కటిల్లేలా నినదిస్తూ అధికారులను, సిబ్బందిని, పికెటింగుచేసి సుమారు ఒక గంటసేపు నిలిపివేశారు. కలెక్టరు కార్యాలయ అధికారుల జోక్యంతో పోలీసులు ఉపాధ్యాయుల్ని అరెస్టుచేసి, వ్యక్తిగత పూచీకత్తుపై విడుదలచేశారు. అరెస్టయినవారిలో ఫేప్టోజిల్లాశాఖ కన్వీనర్, యు టి.యఫ్ జిల్లాశాఖ, సమితిశాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సబ్ కమిటీ సభ్యులు, కార్యవర్గసభ్యులు వున్నారు.

ఆ మధ్యాహ్నం జిల్లా యు టి.యఫ్. కార్యవర్గ సమావేశం స్థానిక స్కౌట్ భవనంలో శ్రీ యస్ విజయకుమార్ అధ్యక్షతన జరిగింది. సమితిశాఖల నిర్మాణం పూర్తిచేయటానికి ఎన్నికల క్యాలండర్ సమావేశం నిర్ణయించింది. జిల్లాశాఖ స్వంత భవనం 1985 చివరికి సమకూర్చుకోవాలని నిర్ణయం గైకొనబడింది

పాలకొల్లుపట్టణశాఖ :- పట్టణశాఖ పక్షాన 11-2-85 న అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శ్రీ జి.ఎ ఫిలిప్, శ్రీజి.ఎన్.ప్రసాద్‌రావు మునిసిపల్ కమిషనర్‌గారిని కలిసి అపరిష్కృత సమస్యలపై మెమోరాండమిచ్చి చర్చించారు. దానిపై 10-15 సం॥ల స్కేళ్ళ ఫిక్సేషన్ జరుగుతున్నాయని, 1978కు పూర్వం కుటుంబనియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న అర్హతగలవారికి అరియర్లకై బిల్స్ చేసుకోవలసిందని, పండుగ అడ్వాన్సులు ఉగాదికి ఇస్తామని, యస్.యస్ సి సర్టిఫికెట్లు కూడా ఉత్తర్వుల మేరకు త్వరలో అందిస్తామని చెప్పారు.

మురమళ్ళ సెంటర్ :- (తూ.గో) ముమ్మిడివరం సమితిలోని మురమళ్ళ సెంటర్ కార్యదర్శిగా యు. ట. యఫ్. అభ్యర్థి శ్రీ రెడ్డి వెంకటేశ్వరరావు 20ఓట్ల మెజారిటీతో నెగ్గారు. జాయింట్ సెక్రటరీగా శ్రీ జి. తాతారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సెంటర్ గత 13 సం॥ల నుండి ఇతర సంఘాల చేతుల్లో ఉన్నది. కార్యకర్తలు గత 8 సం॥లుగా తీవ్ర కృషిచేసిన ఫలితంగా ఈ విజయం లభించింది.

పత్తికొండ సమితి (కర్నూలు) : సమితి సమన్వయ సమావేశం జనవరి 11 జరిగింది. సంఘపక్షాన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ జి.వి.యస్. సౌందరాజన్, శ్రీ యం. నరసప్ప పాల్గొని 20 సమస్యలు సమర్పించి చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవటం జరిగింది.

ఇబ్రహీంపట్నం సమితి (రంగారెడ్డిజిల్లా) : సమితి సమన్వయ సమావేశం జనవరి 30న జరిగింది. మొత్తం 50 సమస్యలపై చర్చలు జరిగాయి. యు.టి.యఫ్. పక్షాన సర్వశ్రీ యం. మార్క్, యం. అంజయ్య చర్చల్లో పాల్గొన్నారు. వ్యక్తిగత సమస్యలు సమావేశాల్లో చర్చించరాదని సమితి అధ్యక్షులు రూలింగు ఇవ్వటం, సమస్యా పరిష్కారానికి ఎట్టిచర్యలు తీసుకోకపోవటం చర్చల్లో నిరసనకు గురయ్యాయి.

వడ్లూరు సెంటర్ :- కార్యదర్శి శ్రీ యం. సాంబమూర్తి, సహాయ కార్యదర్శి శ్రీ యన్. రాజేంద్రప్రసాద్.

నూజివీడు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ పాలక వర్గ ఎన్నికలు

ది నూజివీడు సమితి టీచర్స్ ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ పాలక వర్గ ఎన్నికలు జనవరి 27 వ తేదీన నూజివీడులో జరిగినవి. ఈ ఎన్నికలలో యు.టి యఫ్, ఆర్.జె.యు పి. సంయుక్తంగా ఒక పానెల్‌గాను, వీరితో పోటీగా యస్ టి. యఫ్, అలాగే ఎ పి టి యఫ్, యస్.టి యు. సంఘాలు కూడా తమ తమ ప్యానల్స్‌తో పోటీ చేశాయి. పోటీ చాలా తీవ్రంగా జరిగింది. మొత్తం ఓటర్లు 368 మంది. పోటీ నివారణకు యు టి.యఫ్. ఆర్ జె యు.పి. తదితర పెద్దలు ఎంత కృషి చేసినప్పటికి పోటీ అనివార్యమైనది. ఈ ఎన్నికలకు తాలూకా కో-ఆపరేటివ్ ఆఫీసరు శ్రీ వి. వనమయ్య గారు నిర్వహించారు. ఓటింగులో అత్యధిక ఓట్లు సాధించి ఈ క్రింది వారు పాలక వర్గమునకు ఎన్నికైనారు.

1. శ్రీ కె. వి. ప్రసాదరావు (యు టి యఫ్-206 ఓట్లు)
2. శ్రీ వి. చిన్నప్ప (యు.టి.యఫ్-194 ఓట్లు)
3. శ్రీ డి. జి బోస్ (యు టి యఫ్-183 ఓట్లు)
4. శ్రీ ఎం. శ్రీనివాసమ్ (యు.టి.యఫ్-170)
5. శ్రీ ఎం. రాజేంద్రప్రసాద్ (ఆర్ జె యు పి-199ఓట్లు)
6. శ్రీ ఎం. మాధవరావు (ఆర్ జె యు.పి - 208 ఓట్లు)
6. శ్రీ టి కృష్ణమూర్తి (ఆర్.జె యు పి-180 ఓట్లు)

తర్వాత పాలక వర్గం సమావేశమై ప్రెసిడెంట్‌గా శ్రీ యం. శ్రీనివాసమ్, (యు టి.యఫ్) వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీ వి. చిన్నప్ప (యు.టి.యఫ్), సెక్రటరీగా శ్రీ యం. రాజేంద్రప్రసాద్ (ఆర్ జె యు పి) గార్లను ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. పోటీ తీవ్రంగా జరిగినప్పటికి ప్రశాంతంగా ఎన్నికలు జరిగినందుకు ఉపాధ్యాయులకు, కార్యకర్తలకు యు టి యఫ్. నాయకులు శ్రీ ఎం. యేసుదాసు, ఆర్ జె యు పి నాయకులు శ్రీ వి కృష్ణారావు గార్లు తమ అభినందనలు తెలియజేశారు.

ఆకివీడు సమితిశాఖ (ప.గో) : ది. 20-1-85న యు టి యఫ్. ఆకివీడు సమితిశాఖ సబ్‌కమిటీ అత్యవసర సమావేశము శ్రీ టి. హనుమంతరావుగారి అధ్యక్షతన ఆకివీడు బాలికల ఉన్నత పాఠశాలలో జరుపబడింది. దానిలో ఫేప్టో కార్యక్రమాలపై నిర్ణయాలు తీసుకొన్నారు.

రాజోలుసమితి : గత 6 సంవత్సరములుగా కేశవదాసుపాలెం సెంటరు సెక్రెటరీ శ్రీ జె. బాజీరావు ఏకగ్రీవంగా ఎన్నికవుతూ వచ్చారు. ఈ సంవత్సరము జనవరి 5వ తేదీన జరిగిన సెంటరు క్లాసు కార్యదర్శి ఎన్నికలో శ్రీ కె. బాజీరావు ఎస్. టి. యఫ్ అభ్యర్థిని పూర్తి మెజారిటీతో ఓడించి ఘన విజయం పొందారు.

పాంకిడి సమితి శాఖ (ఆదిలాబాద్) అధ్యక్షుడు శ్రీ బి. పెంటయ్య, ప్రధానకార్యదర్శి శ్రీ అర్ శంకర్, ఉపాధ్యక్షులు శ్రీ టి. విశ్వనాధం, బేబీసరోజిని, కార్యదర్శులు శ్రీ యస్ రాములు, శ్రీ ఎస్. పోచయ్య.

సంపాదకు లేఖలు

ఉన్నతఅర్హతలు - వివక్షాదృష్టి

బి.యిడి, ఆపై అర్హతలు వుండి సెకండరీ గ్రేడ్సుగా, అపాయింట్ కాబడి నేటి వరకు ఎటువంటి ప్రమోషనుగాని, స్కేలు గాని పొందే అవకాశం లేక గత 7, 8 సంవత్సరాల నుండి (1976 నుండి) నేటివరకూ సెకండరీగ్రేడ్సుగానే కంటిన్యూ అవుతూ చాలమంది నిరుత్సాహముతో కాలము గడుపుతున్నారు. 76వ సంవత్సరమునకు పూర్వము వారు కూడా అనేక మంది ఇదే విధముగా దిక్కుతోచని స్థితిలో వున్నారు.

ప్రమోషన్‌ల విషయములో 1:1 నిష్పత్తి పూర్వపు పరిస్థితికి మాత్రమే తగియున్నది. గత కొద్ది సంవత్సరములుగా ఇంప్రూవ్డ్ మరియు బి యిడి, ఆపై అర్హతలలో సెకండరీ గ్రేడ్స్‌గా రిక్రూట్ అవుతున్నవారు పెరుగుతున్న కారణంగా ఇన్‌సర్వీస్ వారికి వచ్చే 50% కోటా ఇంప్రూవ్డ్ వారికి సరిపోవుటలేదు. ఇక అపాయింట్‌మెంటు నాటికి బి ఇడి· అర్హతలుగలవారు మిగిలిపోవుచున్నారు. ఈ స్థితిలో 1.1 రేషియో కొనసాగితే కనీసం రిటైర్‌మెంటునాటికైనా ఈ కేటగిరీ వారు ప్రమోషన్ పొందే అవకాశం ఉండదు. కనుక అందరికీ న్యాయముచేకూరే విధంగా 1:1 రేషియోలో ఇంప్రూవ్డ్, డైరెక్టు రిక్రూట్స్ అనే విచక్షణలేకుండా చూచి అందరికీ న్యాయం చేకూరే విధానం రూపొందించాలి.

అదనపు అర్హతలు వున్నవారికి అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వటం, 1982 రీగ్రూపింగ్ తరువాత పూర్తిగా ఆపివేయడం జరిగింది. కాబట్టి అదనపు ఇంక్రిమెంట్ల విషయంలో 1976 కు పూర్వపుస్థితిని పునరుద్ధరింపజేయాలి.

గ్రేడ్ I అర్హతలు వుండి గ్రేడ్ II పండితులుగా రిక్రూట్ చేయబడిన వారికి గ్రేడ్ I స్కేలు వర్తింపచేసిన విధంగా, బి యిడి ఆపై అర్హతలువుండి సెకండరీ గ్రేడ్సుగా నియమించబడిన ఉపాధ్యాయులకు కూడా బి.యిడి స్కేలు వర్తించేలా కృషిచేయాలి. ఇక ఉన్నత విద్యార్హతలు పొంది స్పెషల్ కేటగిరీ టీచర్లుగా నియమించబడిన ఉపాధ్యాయులకు క్యాజువల్ లేబర్ పొందే కనీస జీతం, సెలవుల సదుపాయమునైనా కల్పించకపోవడం కడు శోచనీయం. మానవతకే మాయని మచ్చ. పరోక్షంగా వెట్టిచాకిరీని పునరుద్ధరించడమే అవుతుంది. ఇట్టి ఉపాధ్యాయుల విషయములో పైసదుపాయములు కల్పిస్తూ వారివారి అర్హతలనబట్టి తగిన పోస్టులలో నియామకం జరిగేలా చూస్తూ వారిసర్వీసు కండిషన్స్ మెరుగుపరిచే విషయంలో ఇప్పటివరకు జారీ అయిన ఉత్తర్వులు తక్షణం అమలు జరిగేలా కృషిసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాము

ఇట్లు
సెకండరీ గ్రేడ్స్‌గా పనిచేస్తున్న బి.యిడి, మరియు
స్పెషల్ టీచర్లు తూ. గో. జిల్లా

పాఠకుల అభిప్రాయాలు

'ఏ ఆశయాల కోసం యు.టి.యఫ్. ఆవిర్భవించిందో, వాటి కనుగుణంగా పత్రిక సకాలంలో రావటంలేదు. ఎన్ని అడ్డంకులున్నా ప్రతినెలా 15వ తేదీకల్లా పత్రిక పాఠకుల చేతిలో ఉండితీరాలి.'

యస్ సుబ్బారెడ్డి, మధిర సమితి·

'జనవరి ముఖచిత్రం మధ్యాహ్నభోజన పథకంలోని లోటుపాట్లను కళ్ళకు కట్టించినందుకు ధన్యవాదాలు!'

డి. కోటయ్య, కోడూరు.

'పత్రిక ఆలస్యాన్ని భరింపలేకుండా ఉన్నాము'

వై. వెంకటరావు, వేడంగి.

జనవరి సంచికలో 'ఇంటర్ తెలుగువాచకాల పరిశీలన'వ్యాసం కళ్లు తెరిపించేదిగా ఉంది. శ్రీ త్రిపురారిగార్కి మా అభినందనాలు.

కె. నాగలక్ష్మి, ప్రగతి, శైలజ, అన్నపూర్ణ, లక్ష్మి, పద్మ, శ్రీలక్ష్మి - సింగరాయకొండ, జూనియర్ ఇంటర్.

ఫిబ్రవరి ముఖచిత్రం, సంపాదకీయం ప్రస్తుత స్థితికి అద్దం పట్టి ... విద్యా విధానాన్ని సూటిగా ఎండగట్టాయి.

జి. యస్. ప్రసాద్, పాలకొల్లు.

సర్వతో ముఖంగా సర్వాంగ సుందరంగా వెలువడుతున్న "ఐక్యోపాధ్యాయ" మాసపత్రికను మెచ్చుకోకుండా ఉండలేక పోతున్నాను. రత్నంగారి "మీసాల ఖరీదు"కు ధన్యవాదాలు!

వివేకవతి, టీచర్, భీమవరం, ప. గో. జిల్లా

కొన్ని సూచనలు

పత్రికలో ఉపాధ్యాయులకు అవసరమైన యీ క్రింది విషయముల వివరములు ఎప్పటికప్పుడు అందింపగోరుచున్నాను.

(1) ఉస్మానియా, ఆంధ్ర మొదలగు విశ్వవిద్యాలయములచే నిర్వహింపబడు ఎక్స్‌టర్నల్ పరీక్షలు, కరస్పాండెన్స్ కోర్సుల యొక్క పరీక్షల వివరాలు. (2) పై యూనివర్శిటీలలో ఇన్ సర్వీసు టీచర్లకు (కరస్పాండెన్స్ కం కాంట్రాక్ట్ ప్రోగ్రాం) షార్ట్ హేండ్ బి.యిడి కోర్సుల వివరాలు. (3) ఓపెన్ యూనివర్శిటీ యొక్క వివరాలు, దానిలో చేరుటకు కావలసిన అర్హతలు - ఫీజులు, పరీక్షల వివరాలు. (4) పదవ తరగతి పరీక్షల ఫీజుల వివరాలు - ఇవన్నీ పత్రికలో వస్తుంటే మారుమూల గ్రామాల్లో ఉండే మాబోటి వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కాన వాటిని సేకరించి ప్రచురింపగోరుచున్నాను.

బి. లింగారెడ్డి, లక్ష్మిదేవిగూడెం, నల్గొండ జిల్లా.

1984 ఆగష్టు, నవంబరు నెలల నుండి పెరిగిన డి. ఏ. పట్టిక

(జి. ఓ. (పి) నెం. 38 తేదీ 5-2-85)

కూర్పు: సర్వశ్రీ కె. బ్రహ్మాజీరావు, పి రాజమౌళి, కె కృష్ణారెడ్డి, పి. ఆనందకుమార్ బాపూజీ, జి. భోగీశ్వరం, ఎ. వ్యాసేశ్వరుడు.

మూల వేతనం	8/84 నుండి 75% 60%	11/84 నుండి 77½% 62%
290	217.50	224.80
295	221.30	228.60
300	225	232.50
305	228.80	236 40
310	232.50	240.30
315	236.30	244.10
320	240	248
325	243.80	251.90
330	247.50	255.80
335	251 30	259.60
340	255	263.50
345	258.80	267.40
350	262.50	271.30
355	266.30	275.10
360	270	279
365	273.80	282.90
370	277.50	286.80
375	281.30	290.60
380	285	294.50
385	288.80	298.40
390	292.50	302.30
395	296.30	306.10
400	300	310
405	303.80	313 90
410	307.50	317.80
415	311.30	321.60
420	315	325.50
425	318.80	329.40
430	322.50	333 30
435	326.30	337.10
440	330	341
445	333.80	344.90
450	337.50	348.80
455	341.30	352.60
460	345	356.50
465	348 80	360.40
470	352.50	364.30
475	356.30	368.10
480	360	372
485	363.80	375.90
490	367.50	379,80
495	371.30	383.60
500	375.00	387.50
505	378.80	391.40
510	382.50	395.30
515	386.30	399.10
520	390	403
525	393 80	406.90
530	397.50	410 80
535	401.30	414.60
540	405	418.50
545	408.80	422.40
550	412.50	426.30
555	416.30	430.10

మూల వేతనం	8/84 నుండి 75% 60%	11/84 నుండి 77½% 62%
560	420	434
565	423.80	437.90
570	427.50	441.80
575	431.30	445.60
580	435	449.50
585	438.80	453.40
590	442.50	457.30
595	446.30	461 10
600	450	465
605	453.80	468 90
610	457.50	472.80
615	461.30	476.60
620	465	480.50
625	468 80	484.40
630	472.50	488.30
635	476 30	492.10
640 to 800	480	496
805	483	499.10
810	486	502.20
815	489	505 30
820	492	508.40
825	495	511.50
830	498	514.60
835	501	517.70
840	504	520.80
845	507	523.90
850	510	527
855	513	530.10
860	516	533.20
865	519	536.30
870	522	539.40
875	525	542.50
880	528	545.60
885	531	548.70
890	534	551.80
895	537	554.90
900	540	558
905	543	561.10
910	546	564.20
915	549	567.30
920	552	570.40
925	555	573.50
930	558	576 60
935	561	579.70
940	564	582.80
945	567	585.90
950	570	559
955	573	592.10
960	576	595.20
965	579	598.30
970	582	601.40
975	585	604.50
980	588	607.60

మూల వేతనం	8/84 నుండి 75% 60%	11/84 నుండి 77½% 62%
985	591	610.70
990	594	613.80
995	597	616 90
1000	600	620
1005	603	623.10
1010	606	626.20
1015	609	629.30
1020	612	632.40
1025	615	635 50
1030	618	638.60
1035	621	641.70
1040	624	644 80
1045	627	647.90
1050	630	651
1055	633	654.10
1060	636	657.20
1065	639	660.30
1070	642	663.40
1075	645	666.50
1080	648	669.60
1085	651	672.70
1090	654	675 80
1095	657	678 90
1100	660	682
1105	663	685.10
1110	666	688.20
1115	669	691.30
1120	672	694.40
1125	675	697 50
1130	678	700.60
1135	681	703.70
1140	684	706.80
1145	687	709.90
1150	690	713
1155	693	716.10
1160	696	719 20
1165	699	722.30
1170	702	725.40
1175	705	728 50
1180	708	731.60
1185	711	734 70
1190	714	737.80
1195	717	740.90
1200	720	744
1205	723	747 10
1210	726	750.20
1215	729	753.30
1220	732	756.40
1225	735	769.50
1230	738	762.60
1235	741	765.70
1240	744	768.80
1245	747	771.90
1250	750	775

మూల వేతనం	8/84 నుండి 75% 60%	11/84 నుండి 77½% 62%	మూల వేతనం	8/84 నుండి 75% 60%	11/84 నుండి 77½% 62%	మూల వేతనం	8/84 నుండి 75% 60%	11/84 నుండి 77½% 62%
1255	753	778.10	1340	804	830.80	1425	855	883.50
1260	756	781.20	1345	807	833.90	1430	858	886.60
1265	759	784.30	1350	810	837	1435	861	889.70
1270	762	787.40	1355	813	840.10	1440	864	892.80
1275	765	790.50	1360	816	843.20	1445	967	895.90
1280	768	793 60	1365	819	846.30	1450	870	899
1285	771	796.70	1370	822	849.40	1455	873	902.10
1290	774	799.80	1375	825	852.50	1460	876	905.20
1295	777	802.90	1380	828	855.60	1465	879	908.30
1300	780	806	1385	831	858.70	1470	882	911.40
1305	783	809.10	1390	834	861.80	1475	885	914.50
1310	786	812 20	1395	837	864.90	1480	888	917.60
1315	789	815.30	1400	840	868	1485	891	920.70
1320	792	818.40	1405	843	871.10	1490	894	923.80
1325	795	821.50	1410	846	874.20	1495	897	926.90
